# సమర్థ రోజు రూపంలో స్మృతిరోజు ..... 18-1-76

**సర్వాత్మల పరమ స్నేహి పరమపిత శివబాబా మాట్లాడుతున్నారు -**

ఈరోజు బాప్‌దాదా తన యొక్క లవలీన పిల్లలందరినీ చూసి పిల్లల స్నేహానికి జవాబు (రెస్పాన్స్) ఇస్తున్నారు. " సదా బాబా సమానంగా విధాత మరియు వరదాత భవ! సదా విశ్వకళ్యాణకారి, విశ్వరాజ్యాధికారి భవ! సదా మాయ మరియు ప్రకృతి, సర్వ పరిస్థితులలో విజయీ భవ! ఈరోజు బాప్‌దాదా విజయీ పిల్లలందరి మస్తకంలో విజయీ తిలకం మెరుస్తున్నట్లు చూస్తున్నారు. పిల్లలందరి చేతిలో విజయీ జెండాను చూస్తున్నారు. ప్రతీ ఒక్కరి మనస్సు నుండి ఇదే మాట - విజయం మా జన్మ సిద్ధాధికారం; ఇదే సూక్తి (స్లోగన్) మారుమ్రోగటం వింటున్నారు. ఈరోజు అమృతవేళ పిల్లలందరి యొక్క స్నేహం మరియు ఆహ్వానం యొక్క మధురాతిమధుర ఆలాపన వింటున్నారు. దూరదూరాల నుండి విడిపోయిన, దప్పికగొన్న, గోపికలు నదుల వలె సముద్రునిలో కలుస్తున్నారు. బాప్‌దాదా కూడా పిల్లల యొక్క స్నేహ స్వరూపంలో కలిసిపోయారు. ప్రతి ఒక్కరి మధురాతిమధురమైన ముత్యాలు హృదయహారమై బాప్‌దాదా కంఠాన్ని అమరి ఉన్నాయి. ప్రతీ ఒక్కరి యొక్క విభిన్న సంకల్పాలు, విభిన్న మధుర గీతాలు వినిపిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే నలువైపుల అందరూ స్మృతి అనే మాలలు బాప్‌దాదాకి వేస్తున్నారు. ఈరోజు స్మృతిరోజుగా జరుపుకుంటున్నారు. బాప్‌దాదా ఈరోజుని స్మృతిరోజుతో పాటు సమర్థరోజు అని కూడా అంటున్నారు. ఈ స్మృతిచిహ్న రోజున బాప్‌దాదా ఎలాగైతే ఆదిలో పిల్లల శిరస్సుపై జ్ఞాన కలశాన్ని ఉంచారో, సాకారుని ద్వారా శక్తులకు తనువు, మనస్సు, ధనాలను అర్పణ చేసారో అదేవిధంగా సాకార తనువు ద్వారా సాకార పాత్ర యొక్క అంతిమ సమయంలో శక్తిసేనకి విశ్వకళ్యాణం కోసం ఆత్మికశక్తిని అర్పణ చేసారు. తాను సూక్ష్మవతనవాసియై సాకారంలో పిల్లలను నిమిత్తం చేసారు. అందువలన ఇది సమర్థరోజు.

ఈరోజు బాబా పిల్లలందరి స్నేహంలో, ధ్వనికి అతీతంగా స్వయంలో కలుపుకుంటూ వెళ్తున్నారు. ఈ సమయంలో నలువైపులా అందరు పూర్తిశక్తితో నిందలు మరియు ఆహ్వానాలతో కూడిన మనస్సు యొక్క మాటలు వినవస్తున్నాయి. వాటన్నింటినీ స్వయంలో నింపుకుంటూ వెళ్తున్నారు. మీ అందరికీ వినిపిస్తున్నాయా? క్రొత్త క్రొత్త పిల్లలకు విశేష రూపంలో బాప్‌దాదా స్మృతికి బదులు ఇస్తున్నారు. పాత పిల్లలకి ఎలా అయితే డబల్ ఇంజన్ యొక్క సహాయం లభించిందో అలాగే క్రొత్త పిల్లలకు గుప్త సహాయం లభించిన అనుభవం యొక్క సంతోష ఖజానా అనే విశేష సహాయాన్ని బాప్‌దాదా కానుకగా ఇస్తున్నారు. వారి యొక్క అనేక నిందలను సేవ మరియు సదా తోడు యొక్క అనుభవం ద్వారా నిందలను ఉత్సాహ ఉల్లాసాల రూపంలోకి పరివర్తన చేస్తున్నారు. ఏవిధంగా అయితే క్రొత్త పిల్లలకి విశేషంగా బాబా పైన, సేవ పైన తగుల్పాటు ఉందో అలాగే బాప్‌దాదాకి కూడా విశేషంగా సహయోగం యొక్క దృష్టి క్రొత్త పిల్లలపై ఉంది. బాబా కూడా ఈ పిల్లల యొక్క అద్భుతాన్ని గుణగానం చేస్తున్నారు. మంచిది.

సర్వ స్నేహీ, సదా ఒకే బాబా యొక్క ప్రేమలో లీనమై ఉండేవారికి, బాప్‌దాదాని ప్రఖ్యాతి చేసేవారికి, సర్వాత్మల ద్వారా జై జై ధ్వనుల మాలలు ధరించే నిమిత్తులకు, విజయీలు మరియు బాబాసమానులు, సర్వ గుణాలను సాకార రూపంలో ప్రత్యక్షం చేసేవారికి, సర్వ సిద్ధులను సేవ కోసం ఉపయోగించేవారికి, విశ్వకళ్యాణకారి బాప్‌దాదా యొక్క హృదయ సింహాసనాధికారి పిల్లలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

ఈ మురళి యొక్క సారం :-

1. ఇది కేవలం స్మృతిరోజు కాదు. సమర్ధరోజు కూడా. ఎందుకంటే బాబా స్వయం సూక్ష్మవతన నివాసియై సాకారంలో పిల్లలని బాబా నిమిత్తం చేసారు.

2. ఏవిధంగా అయితే పాతవాళ్ళకి డబల్ ఇంజన్ యొక్క సహాయం లభించిందో అదేవిధంగా క్రొత్త పిల్లలకి గుప్త సహాయం, ప్రాప్తి యొక్క, అనుభవాల సంతోష ఖజానాను విశేష సహాయంగా(లిఫ్ట్) బాప్‌దాదా కానుక (గిఫ్ట్) ఇస్తున్నారు.

3. ఎలా కావాలంటే, ఏ ఘడియ కావాలంటే ఆవిధంగా మీ స్వరూపాన్ని ధారణ చేయాలి. దానినే ఆత్మబలం (విల్‌పవర్) అంటారు. ప్రేమ స్వరూపంతో పాటు శక్తి స్వరూపం కూడా ఉండాలి. ఇదే అలౌకికత. కేవలం ప్రేమ స్వరూపులుగా ఉంటే అది లౌకికత.

# వర్తమాన అంతిమ సమయం యొక్క తీవ్ర పురుషార్థం ....... 22-1-76

విశ్వకళ్యాణకారి, విశ్వసేవాధారి మరియు ఆత్మలను పదమాపద సౌభాగ్యశాలిగా తయారుచేసే భాగ్యవిధాత పరమాత్మ శివుడు మాట్లాడుతున్నారు -

ఈరోజు విశేషంగా అతి స్నేహీ, గారాభమైన, బాబాని కలుసుకునేటందుకు ఎదురుచూసే చైతన్య ఛాత్రకులైన పిల్లల ముఖాన్ని చూసేటందుకు బాప్‌దాదా వచ్చారు. ఈవిధంగా సదా మిలనం యొక్క సంకల్పంలో, సదా ఇదే సంలగ్నతలో నిమగ్నమై ఉన్న పిల్లలు ఎంతగా బాబాని స్మృతి చేస్తారో బాప్‌దాదా కూడా అంతగానే బదులు ఇస్తున్నారు. ఇటువంటి పదమాపద భాగ్యశాలి ఆత్మలు బాబాకు కూడా ప్రియం మరియు విశ్వానికి కూడా ప్రియం. ఎలాగైతే పిల్లలు బాబాని ఆహ్వానిస్తారో అలాగే విశ్వాత్మలు సర్వ శ్రేష్ఠ ఆత్మలైన మిమ్మల్ని అందరినీ ఆహ్వానం చేస్తూ ఉన్నారు. ఈ ఆహ్వానపు పిలుపు చెవులకు వినిపిస్తుందా? విశేషంగా సాయం సంధ్య వేళలో సూర్యాస్తమయం అయిన తర్వాత జ్ఞాన సూర్యునితో పాటు అదృష్ట సితారలైన మిమ్మల్ని అంధకారాన్ని తొలగించే జ్యోతి స్వరూపులుగా భావించి హద్దులోని లైట్‌కి నమస్కారం చేస్తారు.

ఇది ఎవరి స్మృతిచిహ్నం? శ్రేష్ఠాత్మలైన మీకు రోజూ నమస్కారం పెడుతున్నారని అనుభవం అవుతుందా? ఎందుకంటే బాబా కూడా ఇటువంటి శ్రేష్ఠాత్మలకి విశ్వానికి లేదా బ్రహ్మాండానికి యజమానులైన ఆత్మలకి రోజూ నమస్కారం చేస్తారు. అందువలనే విశ్వంలోని ఆత్మలు కూడా రోజూ నమస్కారం చేయాలనే నియమాన్ని తయారుచేసుకున్నారు.స్వయాన్ని ఇటువంటి నమస్కారయోగ్యులుగా భావిస్తున్నారా? ఈ మహిమ లేదా పూజ పాతవాళ్ళది లేదా సాటిలేని పిల్లలది అని అనుకోవటం లేదు కదా? క్రొత్తగా వచ్చి తీవ్ర పురుషార్థం చేసేవారు బాప్‌దాదా నయనాలలో నిండి ఉన్నారు. ఏవిధంగా అయితే పిల్లల నయనాలలో సదా బాబాయే నిండి ఉంటారో, బాబా సదా తోడుగా ఉన్నట్లు, సమీపంగా ఉన్నట్లు అనుభవం చేసుకుంటారో అలాగే ఆలశ్యంగా వచ్చినా కానీ దూరంగా అయితే లేరు, సమీపంగా ఉన్నారు. అందువలన చివర్లో వచ్చిన పిల్లలకు డ్రామానుసారం తీవ్ర పురుషార్థంతో తీవ్రంగా అంటే ముందుకు వెళ్ళిపోయే స్వర్ణిమ అవకాశం విశేషంగా లభించింది. ఈ స్వర్ణిమ అవకాశాన్ని సదా స్మృతిలో ఉంచుకుని పూర్తి ధ్యాస పెట్టండి.


Created by Universal Document Converter

బాప్‌దాదా కూడా క్రొత్త పిల్లల ఉత్సాహ ఉల్లాసాలను, ధైర్యాన్ని చూసి హర్షిస్తున్నారు మరియు దాంతోపాటు సహయోగాన్ని, విశేష స్నేహాన్ని కూడా ఇస్తున్నారు.

ఇప్పుడు ఈ సంవత్సరం విశ్వాత్మల యొక్క అనేక రకాల కోరికలను అనగా మనోకామనలను పూర్తి చేయాలనే ధృడ సంకల్పం తీసుకోండి. ఇతరుల కోరికలను పూర్తిచేయటమంటే స్వయం ఇచ్ఛామాత్రం అవిద్యాగా (కోరిక అంటే ఏమిటో తెలియనివారు) అవ్వటం. ఇవ్వటం అంటే తీసుకోవటం అని ఎలా అంటారో అలాగే ఇతరుల కోరికలను పూర్తి చేయటం అంటే స్వయాన్ని సంపన్నంగా తయారుచేసుకోవటం. వర్తమాన అంతిమ సమయం యొక్క తీవ్ర పురుషార్ధం ఇదే - ఒకే సమయంలో రెండు కార్యాలు చేయాలి. అవి ఏవి? ఇతరులకు ఇవ్వటం అంటే స్వయంలో ఆ లోటును పూడ్చుకోవటం. అంటే ఇతరులను తయారు చేయటమే తయారవ్వటం. భక్తి మార్గంలో ఏ వస్తువు లోటుగా ఉంటే ఆ వస్తువుని దానం ఇస్తారు. దానం ఇస్తే అది ఎప్పుడు లోటు ఉండదు. కనుక ఇవ్వటం అంటేనే తీసుకోవటం. అదేవిధంగా ఏ సబ్జక్టులో, ఏ విశేషతలో లేదా ఏ గుణంలో స్వయాన్ని బలహీనంగా అనుభవం చేసుకుంటున్నారో ఆ విశేషతని లేదా గుణాన్ని దానం చేయండి అనగా ఇతరాత్మల కోసం సేవలో ఉపయోగిస్తే ఆ సేవకి ఫలితంగా ప్రత్యక్షఫలం రూపంలో దానిని మీలో అనుభవం చేసుకోగలరు. సేవ అనగా ఫలం లభించటం. మొదట్లో స్వయానికి ఎంతో సమయం ఇచ్చేవారు, ఇప్పుడు ఎక్కువ సమయం లేదు, మొదట స్వయానికి సమయం ఇచ్చి తర్వాత ఇతరాత్మలకి సమయం ఇవ్వటానికి. కనుక తీవ్రపురుషార్ధం అంటే స్వయం మరియు ఇతరాత్మల సేవ రెండూ వెనువెంట జరగాలి. ప్రతీ సెకండు, ప్రతీ సంకల్పంలో స్వ కళ్యాణం, విశ్వకళ్యాణ భావన రెండూ వెనువెంట ఉండాలి. ఒక సెకనులో రెండు కార్యాలు చేయాలి, అప్పుడే డబల్ కిరీటధారులుగా కాగలరు. ఒకవేళ ఒక సమయంలో ఒక కార్యమే చేస్తే దానికి ప్రాలబ్ధంగా క్రొత్త ప్రపంచంలో కూడా ఒక లైట్ కిరీటం అంటే పవిత్ర జీవితం, సుఖ సంపన్న జీవితం ప్రాప్తిస్తుంది. అంతేకానీ రాజ్య సింహాసనం లేదా కిరీటం లభించదు. అంటే ప్రజాపదవిని ప్రాలబ్ధంగా పొందుతారు. కానీ డబల్ కిరీటధారులుగా అవ్వాలంటే ప్రతీ సమయం డబల్ సేవ అనగా స్వయం మరియు ఇతరాత్మల సేవ చేయండి. ఆఖరున వచ్చినా కానీ చేయాల్సిన తీవ్ర పురుషార్ధం ఇదే. ఈవిధమైన తీవ్ర పురుషార్ధం చేస్తున్నారా? విశేషంగా వర్తమాన సమయంలో ఈ పరిశీలన చేసుకోండి. ఈ సాధన ద్వారానే స్వయం మరియు సమయం యొక్క పరివర్తన చేయగలరు. మంచిది.

**ఈవిధంగా సదా ఆశావంతులు, స్వ మరియు విశ్వ పరివర్తకులకు, బాప్‌దాదా సమానంగా సదా విశ్వకళ్యాణం యొక్క శుభ బావనలో ఉండేవారికి, సర్వాత్మల కోరికలన్నింటినీ పూర్తి చేసే తీవ్ర పురుషార్ధులకు, సమయం మరియు సంకల్పాలను సేవలో ఉపయోగించే విశ్వ సేవాధారులకు, విశ్వకళ్యాణకారీ సర్వ శ్రేష్ట ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

**ఈ మురళి సారం :-**

1. సదా మిలనం యొక్క సంకల్పంలో, అదే సంలగ్నతలో ఉండే పిల్లలు ఎంత బాబాని స్మృతి చేస్తున్నారో అంత బాప్‌దాదా కూడా దానికి ఫలితం ఇస్తున్నారు. అటువంటి పదమాపద భాగ్యశాలి ఆత్మలు బాబాకి మరియు విశ్వానికి కూడా ప్రియం.

2. తీవ్ర పురుషార్ధం అంటే ఒకే సమయంలో రెండు కార్యాలు చేయాలి. అంటే స్వయం మరియు ఇతరాత్మల సేవ చేయాలి. ప్రతి సెకండు, సంకల్పం స్వయంపట్ల మరియు విశ్వం పట్ల కళ్యాణకారీ భావన ఉంచుకోవాలి.

Created by Universal Document Converter

# పరివర్తనకి ముఖ్య ఆధారం - ప్రతి సెకండు సేవలో తత్పరులై ఉండటం ....22-1-76

**విశ్వ సేవాధారి, మహాదానిగా తయారు చేసే వరదాత శివబాబా అన్నారు -**

మహారథీల ఆత్మిక సంభాషణలో విశేషంగా ఏ విషయం ఉంటుంది? ఎక్కువమంది మహారథీల ఆత్మిక సంభాషణలో విషయం ఏమిటంటే సమయానుసారంగా ఏవిధంగా పరివర్తన కావాలి? సమయం మరియు స్వయాన్ని చూసుకుని ఏమవుతుందో అనే ప్రశ్న వస్తుంది. కానీ పరివర్తనకి ముఖ్య ఆధారం – ప్రతి సెకండు సేవలో తత్పరులై ఉండటం. ఏదైతే సమయం ఉందో అది అంతా సేవార్ధమే ఉపయోగించాలని ప్రతి మహారథికి సదా ఇదే సంకల్పం ఉంటుంది. తమ దేహం లేదా శరీరం యొక్క అవసర కర్మలలో సమయం ఉపయోగించినా కానీ అలా స్వయం కోసం ఉపయోగించుకుంటూ కూడా మనస్సు ద్వారా విశ్వకళ్యాణం యొక్క సేవను వెనువెంట చేయగలరు. వాచా లేదా కర్మణా ద్వారా చేయలేకపోయినా కానీ మనస్సులో కళ్యాణకారి భావన యొక్క సంకల్పం ఉంటే అది కూడా సేవా సబ్జక్టులో జమ అవుతుంది.

భక్తిమార్గంలో మహాదాని అని ఎవరిని అంటారు? ప్రతి వస్తువు ప్రతి సమయం స్వయం కోసం కాకుండా ఇతరుల దానపుణ్యాల కోసం ఉపయోగిస్తారో అటువంటి వారిని మహాదాని అని అంటారు లేదా దాత అని అంటారు. ఎవరైతే అవినాశిగా ఎల్లప్పుడూ దానం చేస్తూనే ఉంటారో అటువంటి వారినే మహాదాని అని అంటారు. అదేవిధంగా స్వయం కోసం సమయం ఉపయోగిస్తూ కూడా నేను విశ్వసేవార్ధం ఉన్నాను అని సదా భావించండి. వేదికపై కూర్చున్నప్పుడు ఎలాగైతే విశేష ధ్యాస ఉంటుందో; నేను ఈ సమయంలో సేవావేదికపై ఉన్నాను అని భావించటం ద్వారా సాధారణత ఉండదు, సేవ యొక్క పూర్తి ధ్యాస ఉంటుంది. అదేవిధంగా సదా స్వయాన్ని సేవావేదికపై ఉన్నట్లుగా భావించండి. దీని ద్వారానే పరివర్తన వస్తుంది. సేవాకార్యంలో నిరంతరం తత్పరులై ఉండటం ద్వారా స్వయంలో ఉండే బలహీనతలు కూడా తొలగిపోతాయి మరియు సేవకి ఫల స్వరూపంగా అనేకాత్మల మనస్సుతో ఆశీర్వదిస్తారు లేదా గుణగానం చేస్తారు. ఆ ప్రాప్తి లేదా సంతోషం ఆధారంగా ఇంకా బిజీగా ఉండటం వలన లోపాలన్నీ సమాప్తి అయిపోతాయి. కనుక పరివర్తన అవ్వడానికి సాధనం ఇదే కనుక దీనికోసమే ఒకరికొకరు ధ్యాసను ఇప్పించుకుంటూ ప్రత్యక్షంలోకి తీసుకురావాలి. స్మృతియాత్రలో స్థితులవ్వటం కూడా వర్తమాన సమయాన్ని అనుసరించి విశ్వకళ్యాణకారి స్థితిని అనుసరించి సేవాఖాతాలోనే జమ అవుతుంది. ఎందుకంటే మహారథీల యొక్క స్మృతియాత్ర ఇప్పుడు స్వయం కోసం కాదు; స్మృతియాత్ర యొక్క సమయం కూడా స్వయంతో పాటు సర్వుల కళ్యాణం లేదా సర్వుల సేవార్ధం. స్వయం అనుభవం చేసుకోవడానికి చాలా సమయం లభించింది కానీ ఇప్పుడు మహాదాని మరియు వరదానిగా అయ్యే స్థితి. అవ్యక్త బాప్‌దాదా తిరిగి అడుగుతున్నారు – మహారథీ యొక్క పరిభాష ఏమిటి? మహారథి అంటే డబల్ కిరీటధారి అంటే డబల్ సేవాధారి. స్వయం మరియు సర్వుల సేవ యొక్క సమానత ఉండాలి. అటువంటి వారినే మహారథి అని అంటారు. బాల్యంలో సమయాన్ని స్వయం కోసం ఉపయోగించుకుంటారు కానీ బాధ్యత గల ఆత్మల యొక్క సమయం సేవ కోసం ఉపయోగపడాలి. గుఱ్ఱపుసవారి లేదా కాలిబలం అయిన వారి సమయం ఎక్కువగా స్వయం కోసం ఉపయోగించబడుతుంది. స్వయమే ఒకొక్కసారి గొడవపడతారు, ఒకొక్కసారి


Created by Universal Document Converter

ధారణ చేస్తారు, ఒకొక్కసారి ధారణలో ఫెయిల్ అయిపోతూ ఉంటారు. ఒకొక్కసారి తీవ్ర పురుషార్ధంలో, ఒకొక్కసారి సాధారణ పురుషార్ధంలో ఉంటారు. ఒకొక్కసారి ఒక సంస్కారంతో, మరోసారి మరో సంస్కారంతో యుద్ధం చేస్తూ ఉంటారు. వీరు స్వయం కోసం ఎక్కువ సమయాన్ని పోగొడతారు. కానీ మహారథీలు ఆవిధంగా చేయరు. పిల్లలు ఆటబొమ్మలతో ఆడుకుంటారు, వాటిని తయారుచేసుకుంటారు, తిరిగి పాడు చేస్తారు కూడా. అదేవిధంగా వీరు కూడా తమ సంస్కారాలనే ఆటబొమ్మలతో ఒకొక్కసారి ఆడుకుంటారు, ఒకొక్కసారి పగులగొడతారు, ఒకొక్కసారి తయారుచేస్తారు. ఒకొక్కసారి వాటికి వశం అయిపోతారు, ఒకొక్కసారి వాటిని వశం చేసుకుంటారు. కానీ ఇవన్నీ బాల్యానికి గుర్తులు కానీ మహారథీలది కాదు. మంచిది.

# సంకల్పం, వాచా మరియు స్వరూపం ఉన్నతంగా మరియు పవిత్రంగా అవ్వటం ద్వారా బాబా యొక్క ప్రత్యక్షత ....23-1-76

ఉన్నతమైన మరియు పవిత్రమైన శివబాబా బ్రహ్మావత్సలతో మాట్లాడుతున్నారు -

స్వయాన్ని ఉన్నతంగా మరియు పవిత్రంగా భావించి ప్రతి సంకల్పం లేదా కర్మ చేస్తున్నారా? ఉన్నతం అంటే ఉన్నతోన్నత బ్రాహ్మణులు; విరాట రూపంలో బ్రాహ్మణులకు పిలక స్థానం ఇచ్చారు. ఎలాగైతే పిలక స్థానం ఉన్నతమైనదో అదేవిధంగా స్థానంతో పాటు స్థితి కూడా ఉన్నతమేనా? ఎలాగైతే పేరు ఉన్నతమైనదో ఆవిధమైన ఉన్నత గౌరవం మరియు ఉన్నతమైన పని ఉండాలి. ఉన్నతోన్నత భగవంతుడు అని బాబా గురించి ఎలాగైతే మహిమ ఉందో అదేవిధంగా పిల్లలకు కూడా ఉన్నతోన్నత బ్రాహ్మణులు అనే మహిమ ఉంది. ఈ ఉన్నత స్థితికి స్మృతిచిహ్నం ఇప్పటి వరకు నడుస్తూ వచ్చింది - ఏదైనా శ్రేష్ట కర్తవ్యం లేదా శుభ కార్యాన్ని నామధారి బ్రాహ్మణులతోనే చేయిస్తారు. ఈ సమయంలోని శ్రేష్ట కర్మ యొక్క స్మృతిచిహ్నాన్ని చైతన్య సత్యమైన బ్రాహ్మణుల రూపంలో ఇప్పుడు కూడా చూస్తున్నారు మరియు వింటున్నారు. ఒకవైపు శ్రేష్ట కర్మ యొక్క మహిమ లేదా కీర్తన కూడా వింటున్నారు; మరోవైపు స్వయం శ్రేష్ట పాత్రను అభినయిస్తున్నారు. స్మృతిచిహ్నం మరియు ప్రత్యక్ష పాత్ర రెండింటినీ వెనువెంట చూస్తున్నారు. మీరు ఎంత ఉన్నతంగా ఉండేవారో మరియు ఉంటారో ఆ స్మృతిచిహ్నం ద్వారా రుజువవుతుంది. బ్రాహ్మణులు ఎలాగైతే ఉన్నతమైనవారో అదేవిధంగా బ్రాహ్మణుల సమయం కూడా అన్ని యుగాల కంటే సర్వ శ్రేష్ట యుగం అంటే సంగమయుగి సమయం అంటే అమృతవేళ లేదా బ్రహ్మముహూర్త సమయం. బ్రాహ్మణులకు ఇంత సర్వ శ్రేష్ట స్థితి ఎందుకు తయారయ్యింది? ఎందుకంటే బ్రాహ్మణులే ఉన్నతోన్నత లేదా శ్రేష్ట కర్తవ్యంలో సహయోగిగా అయ్యే శ్రేష్ట భాగ్యాన్ని ప్రాప్తింపచేసుకుంటారు. మీ యొక్క ఇంత ఉన్నత పాత్ర, ఉన్నత తండ్రి, శ్రేష్ట స్థానం మరియు శ్రేష్ట గౌరవం స్మృతిలో ఉంటున్నాయా? ఇంత శ్రేష్ట భాగ్యాన్ని కల్పమంతటిలో ఎప్పుడూ ప్రాప్తింప చేసుకోలేరు. ఈవిధంగా ఉన్నతంతో పాటు పవిత్రంగా అయిన స్మృతిచిహ్నాన్ని ఇప్పటికీ వింటున్నారు. ప్రజలు బ్రాహ్మణులకి బదులు మీ దేవతా రూపానికి కూడా మహిమ చేస్తారు.

Created by Universal Document Converter

ఉన్నతస్థితి యొక్క మహిమ ఏమిటి? కమల నయనాలు, కమల హస్తాలు, ముఖకమలం... ఈ రూపంలో ఇప్పటికీ కూడా మహిమ చేస్తూ ఉంటారు. కనుక ఇప్పుడు ప్రత్యక్షంగా పరిశీలించుకోండి – ప్రతి కర్మేంద్రియం కమలం సమానంగా అతీతంగా అయ్యిందా; కమలం సంబంధ సంప్రదింపుల్లో ఉంటూ కూడా అతీతంగా ఉంటుంది అదేవిధంగా కర్మేంద్రియాలు కర్మ మరియు కర్మఫలం యొక్క సంప్రదింపుల్లోకి వస్తూ అతీతంగా ఉంటుందా అంటే దేహం మరియు దేహ సంబంధాలు మరియు ఈ పాత దైహిక ప్రపంచం యొక్క ఆకర్షణకి అతీతంగా ఉంటున్నాయా? ఏ కర్మేంద్రియం యొక్క రసన అనగా చూడాలని, వినాలని లేదా మాట్లాడాలని ఇలా ఏ కర్మేంద్రియం తనకి వశీభూతం చేసుకోవటం లేదు కదా? వశీభూతం అవ్వటం అంటే పవిత్రులకి బదులు భూతంగా అవ్వటం, భూతంగా అయిపోతే; భూతాల కర్తవ్యం ఏమిటి? దుఃఖించటం మరియు దుఃఖపెట్టడం; ఉన్నత బ్రాహ్మణుల నుండి శూద్రులుగా అయిపోతున్నారు. అందువలన నేను ఉన్నతమైన మరియు పవిత్రమైన ఆత్మను అని సదా స్మృతిలో ఉంచుకోండి. ఎప్పుడైతే ఇది ప్రత్యక్ష రూపంలో అంటే సంకల్పం మరియు స్వరూపంలో కూడా స్మృతి ఉంటుందో అప్పుడే ప్రత్యక్షతా సంవత్సరాన్ని జరుపుకోగలరు. ఎంత వరకు స్వయం ఉన్నతంగా మరియు పవిత్ర స్వరూపంగా అవ్వరో అంత వరకు ఉన్నతోన్నతమైన బాబాని ఏవిధంగా ప్రత్యక్షం చేయగలరు? స్వయంలో బాబా సమానమైన గుణాలు మరియు కర్తవ్యాన్ని ప్రఖ్యాతి చేయటమే బాబాని ప్రత్యక్షం చేయటం. ఉన్నతమైన పని ద్వారానే ఉన్నతమైన బాబాకి పేరు వస్తుంది. మీ ఆత్మిక మూర్తి ద్వారా ఆత్మిక తండ్రిని ప్రత్యక్షం చేయాలి; ప్రతి ఆత్మ ప్రతి బ్రాహ్మణాత్మలో బ్రహ్మాబాబాని చూడాలి. రచన తన ద్వారా రచయితను చూపాలి. ప్రతి ఒక్కరి నోటి నుండి స్వయం భగవంతుడు వీరిని ఇంత అదృష్టవంతులుగా తయారుచేశారు అనే మాట రావాలి. ప్రతి ఒక్కరి అదృష్టం బాప్‌దాదా యొక్క చిత్రాన్ని ప్రసిద్ధి చేయాలి. ప్రతి ఒక్కరు స్వయాన్ని దివ్యమైన స్వచ్ఛమైన దర్పణంగా తయారుచేసుకోండి ఆ దర్పణం ద్వారా అనేకులకి బాప్‌దాదా సాక్షాత్కారం అవ్వాలి. సాక్షాత్తు బాబా సమానమైన స్థితియే బాబాని సాక్షాత్కారం చేయించగలదు.

ప్రత్యక్షతా సంవత్సరం జరుపుకోవటం అంటే స్వయాన్ని బాబా సమానంగా తయారు చేసుకోవటం. ఈ స్థూల సాధనాలు నిమిత్తమాత్రపు సాధనాలు. సిద్ధి స్వరూపమే సదాకాలిక సాధనం. వీరిని ఉన్నతంగా తయారుచేసింది ఉన్నతోన్నతమైన భగవంతుడు అని సిద్ధి స్వరూపమే స్వతహాగానే బాబాని సిద్ధి చేస్తుంది. అందువలన సాధనాలతో పాటు సిద్ధి స్వరూపాన్ని తయారుచేస్కోండి. సంకల్పం, వాచా మరియు స్వరూపం మూడూ ఉన్నతంగా మరియు పవిత్రంగా ఉండాలి. ఉల్లాసాలు, శ్రేష్ఠ సంకల్పం, శ్రమ మరియు సంలగ్నతను చూసి హర్షిస్తున్నారు కూడా కానీ ఇక ముందు కొరకు సహయోగం ఇచ్చేటందుకు ప్లాన్ చెప్తున్నారు. అందరి సంకల్పం ఒకటే; ఒకే సంకల్పంలో మహాశక్తి ఉంటుంది. ఏకీరస స్థితిలో స్థితులై ఈ సంకల్పాన్ని స్వరూపంలోకి తీసుకురండి. కల్పకల్పం విజయం యొక్క అదృష్టచిత్రానికి ఇప్పటికీ మహిమ ఉంది మరియు స్థిరంగా ఉంది. మంచిది.

**ఈవిధంగా మీ అదృష్టం ద్వారా బాప్‌దాదా యొక్క చిత్రాన్ని చూపించేవారికి, సదా కమలం సమానంగా అల్పకాలిక ఆకర్షణల నుండి అతీతంగా ఉండేవారికి, బాబా సమానంగా ఉన్నతమైన మరియు పవిత్రమైన స్వమానంలో స్థితులై ఉండేవారికి, ప్రతి ఆత్మలో బాబా యొక్క స్నేహాన్ని, స్వరూపాన్ని మరియు సంబంధాన్ని ప్రత్యక్షం చేసేవారికి, సర్వ శ్రేష్ఠ ఉన్నతోన్నత బ్రాహ్మణులకు ఉన్నతోన్నతమైన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# అంతిమస్థితి యొక్క పురుషార్థం ....... 23-1-76

అతీతమైన వ్యాయామం (డ్రిల్) నేర్పించేవారు, సుఖశాంతి దాత, సర్వుల మనోకామనలు పూర్తి చేసే దివ్య జ్యోతిబిందు స్వరూప శివబాబా మాట్లాడుతున్నారు -

ప్రత్యక్షతా సంవత్సరం జరుపుకోవటానికి బాప్‌దాదాని వార్తాపత్రికల ద్వారా, కార్డులు ద్వారా విశేష రూపంలో ప్రత్యక్షం చేయటానికి ప్రయత్నించారు. ఇవి కూడా సేవకి అవసర సాధనాలు. కానీ ఈ వార్తాపత్రికలు లేదా కార్డులు మొదలైనవి ఆరోజు చూస్తారు, చదువుతారు, వింటారు ఆ తర్వాత అది స్మృతిలో నిండిపోతుంది. సమాప్తి అని అయితే అనకూడదు, ఎందుకంటే సమయానికి ఆ స్మృతి స్వరూపంలోకి వస్తుంది అందువలన సమాప్తి అని అనకూడదు, నిండింది అని అనాలి. వీటి ద్వారా కూడా భూమిలో ఎంతోకొంత అయినా స్నేహం మరియు పరిచయం యొక్క నీరు అయితే పడింది. కానీ ఆ బీజం నుండి ప్రత్యక్షతా ఫలం ఎలా వస్తుంది? నీళ్ళు అయితే వేశారు, ఎందుకు వేశారు? ఫలం కోసం. కానీ ఆ ఫలం ఎలా వస్తుంది? అంటే సంకల్పం ప్రత్యక్ష స్వరూపంలోకి ఎలా వస్తుంది? దీని కొరకు అయితే సదాకాలికంగా ఇక కార్డులు ముద్రిస్తూనే ఉండరు కదా!

ఈరోజుల్లో ఎక్కువమంది ఆత్మల కోరిక ఏమిటి? సుఖ శాంతులు పొందాలనే కోరిక అయితే ఉంది. కానీ విశేష భక్తాత్మల కోరిక ఏమిటి? ఎక్కువమంది భక్తుల యొక్క కోరిక ఏమిటంటే ఒక్క సెకండు అయినా ప్రకాశం చూడాలని (సాక్షాత్కారం). మరయితే ఆ కోరిక ఎలా పూర్తి అవుతుంది? వారి కోరిక పూర్తి అయ్యే సాధనం - బ్రాహ్మణుల యొక్క నయనాలు. ఈ నయనాల ద్వారా బాబా యొక్క జ్యోతి స్వరూపం సాక్షాత్కారం అవ్వాలి. ఈ నయనాలు నయనాలుగా కనిపించవు, రెండు కాంతిగోళాలుగా కనిపిస్తాయి. ఆకాశంలో నక్షత్రాలు ఎలా మెరుస్తాయో అలాగే ఈ కళ్ళు సితారల వలె మెరుస్తూ కనిపించాలి. కానీ అలా ఎప్పుడు కనిపిస్తాయంటే స్వయం ప్రకాశ (లైట్) స్వరూపంలో స్థితులైనప్పుడు. కర్మలో కూడా లైట్‌గా అంటే తేలికగా మరియు స్వరూపంలో లైట్‌గా, స్థితి కూడా లైట్‌గా ఉండాలి. ఎప్పుడైతే ఇటువంటి పురుషార్థం, స్థితి, స్మృతి విశేషాత్మలకు ఉంటుందో ఆ విశేష ఆత్మలను చూసిన పురుషార్థీలందరికీ కూడా ఇదే పురుషార్థం ఉంటుంది. మాటిమాటికి కర్మ చేస్తూ పరిశీలించుకోండి - కర్మలో తేలికతనం ఉందా? కర్మ యొక్క భారం లేదు కదా? కర్మభారం తన వైపు లాక్కుంటుంది. ఒకవేళ కర్మలో ఆ భారం లేకపోతే అది తన వైపు లాగకపోతే అది కర్మయోగంలోకి పరివర్తన అయిపోతుంది.

ప్రత్యక్షతా సంవత్సరం జరుపుకోవాలనే స్వరూపం మరియు సాధనాలు ఇవన్నీ అందరి బుద్ధిలో ఉన్నాయా? అటువంటి ప్లాన్ తయారుచేసారు కదా? సాకారంలో చూశారు కదా, ఎంతగా అతి కర్మలోకి వచ్చినా, విస్తారంలోకి వచ్చినా, రమణీయతలోకి వచ్చినా సంబంధ సంప్రదింపుల్లోకి వచ్చినా అంతగానే అన్నింటికీ అంతే అతీతంగా అయిపోవాలి.సంబంధంలోకి లేదా కర్మలోకి రావటం ఎంత సహజమో, అతీతంగా అవ్వటం కూడా అంతే సహజం అనిపించాలి - ఇటువంటి అభ్యాసం కావాలి. సమయం అతిగా ఉన్నప్పుడు సెకండు కూడా అతిగా వెళ్తుంది. ఇప్పుడిప్పుడే అతి, ఇప్పుడిప్పుడే అంతం. ఇదే అంతిమ సంవత్సరం యొక్క లేదా అంతిమ స్థితి యొక్క పురుషార్థం. అటువంటి ప్లాన్ తయారుచేయండి. ఇదే అతి మరియు అంతం యొక్క వ్యాయామం. దీనిని ప్రయత్నిస్తూ ఉండండి. ఇప్పుడిప్పుడే అతి సంబంధంలోకి రావాలి మరలా ఇప్పుడిప్పుడే

Created by Universal Document Converter

అంతగా అతీతం అయిపోవాలి. లైట్‌హౌస్‌లో లీనమైపోవాలి, లైట్‌హౌస్ అంటే మీ జ్యోతిదేశం. ఇప్పుడిప్పుడే కర్మ క్షేత్రంలోకి రావాలి. మరలా ఇప్పుడిప్పుడే పరంధామం వెళ్ళిపోవాలి.

మాతలతో మధుర సంభాషణ చేస్తున్న సమయంలో చెప్పిన అవ్యక్త బాప్‌దాదా యొక్క మధుర మహావాక్యాలు దు:ఖం లేదా గ్లానిలో కూడా కళ్యాణం ఉంది. బాప్‌దాదాకి ఆది నుండి మాతలంటే విశేష స్నేహం, యజ్ఞ స్థాపనలో కూడా విశేషంగా ఎవరి పాత్ర ఉంది. నిమిత్తంగా ఎవరయ్యారు? మరియు అంతిమంలో కూడా ప్రత్యక్షత లేదా విజయీ నినాదం మ్రోగించడానికి ఎవరు నిమిత్తమవుతారు? మాతలు. సంగమయుగంలో గోపికలకి విశేష పాత్ర ఉంది. గోపీ వల్లభుడు అనే మహిమ కూడా ఉంది కదా! మాతలకి సదా ఇదే కోరిక ఉంటుంది - శ్రేష్టమైనవారు నన్ను సొంతం చేసుకోవాలి, మంచి వరుడు లభించాలి, మంచి ఇల్లు లభించాలని. మరి బాబాయే వచ్చి తనవారిగా చేసుకున్నారంటే ఇంకేమి కావాలి? ఈ కళ్యాణకారీ యుగంలో ఏవైనా పరిస్థితులు వస్తే ఆ పరిస్థితులు చూడకుండా, వర్తమానం చూడకుండా; వర్తమానంలో ఉన్న భవిష్యత్తును చూడండి. ఎవరైనా దు:ఖం ఇస్తున్నారు లేదా గ్లాని చేస్తున్నారనుకోండి; దానిలో కూడా నా కళ్యాణం ఉంది అని అనుకోండి. అందులో ఉన్న కళ్యాణం ఏమిటంటే ఆ దు:ఖం లేదా గ్లాని సుఖదాత యొక్క స్మృతికి దగ్గరగా తీసుకువెళ్తుంది. బాహ్యరూపంతో చూడకండి, కళ్యాణ రూపంతో చూడండి. అప్పుడు ఏ పరిస్థితి కఠిన పరిస్థితిగా అనిపించదు. దీనితో మీ ఉన్నతి చేసుకోగలరు.

**ఈ మురళి యొక్క సారం -**

1. భక్తుల కోరిక ఒక సెకను అయినా లైట్‌ని చూడాలని. దానిని పూర్తి చేసేసాధనం బ్రాహ్మణులైన మీ నయనాలు. ఈ నయనాలు నయనాలుగా కాదు, కాంతిగోళాలుగా కనిపించాలి. దీని ద్వారా బాబా జ్యోతి స్వరూపం సాక్షాత్కారం అవ్వాలి.

2. అంతిమస్థితికి ఇదే పురుషార్థం - ఇప్పుడిప్పుడే అతి మరియు ఇప్పుడిప్పుడే అంతం. ఏవిధంగా అయితే కర్మలోకి సంబంధంలోకి రావటం సహజమో అదేవిధంగా అతీతంగా అవ్వటం కూడా సహజం.

3. ఎటువంటి దు:ఖం వచ్చినా, గ్లాని జరిగినా దానిలో కూడా మీ కళ్యాణం అని భావించండి. ఈ దు:ఖం లేదా గ్లాని కూడా సుఖదాత యొక్క స్మృతికి సమీపంగా తీసుకువెళ్తుంది.

# పురుషార్థాన్ని తీవ్రం చేసుకునే యుక్తి - ఇప్పుడు లేకున్నా మరెప్పుడూ లేదు........24-1-76

ఆత్మిక సేవాధారి టీచర్స్‌తో మధుర సంభాషణ చేస్తూ చెప్పిన అవ్యక్త బాప్‌దాదా యొక్క మధుర మహావాక్యాలు -

టీచర్స్ ఏవిధంగా అయితే విశేష సేవార్థం నిమిత్తం అయిన విశేష ఆత్మలో అదేవిధంగా పురుషార్థం కూడా ఉంటుందా లేక విద్యార్థుల పురుషార్థం వలె మీ పురుషార్థం కూడా ఉంటుందా? పాత్రను అనుసరించి విశేష పురుషార్థం ఏమి చేస్తున్నారు? సంపూర్ణంగా అవ్వాలి, సతోప్రధానంగా

Created by Universal Document Converter

అవ్వాలి - ఇది అయితే అందరి లక్ష్యం, ఇది అయితే సాధారణం కానీ టీచర్స్ యొక్క విశేష పురుషార్థం ఏమిటి? ఈరోజుల్లో చేయాల్సిన విశేష పురుషార్థం ఏమిటంటే - ప్రతి సంకల్పం శక్తిశాలిగా ఉండాలి. సాధారణంగా ఉండకూడదు. సమర్థంగా ఉండాలి. వ్యర్థంగా ఉండకూడదు. టీచర్ అంటే అర్థం ఏమిటి? సేవాధారి. ఒక సెకండు కూడా సేవ లేకుండా ఉండకూడదు. మురళీ చదవటం, పరిశీలించుకోవటం, ఇది మామూలు విషయం. ఏవిధంగా అయితే సమయం సమీపంగా వస్తూ ఉందో ఆవిధంగా నిమిత్తమైన విశేష ఆత్మలు కూడా చేయాల్సిన పురుషార్థం ఏమిటంటే సమయం కంటే వేగంగా పరిగెత్తాలి. సమయం ఇంకా చాలా ఉంది, చేరుకోవచ్చులే అనుకోకూడదు. కానీ " ఇప్పుడు లేకున్నా మరెప్పుడూ లేదు" అనేది బుద్ధిలో పెట్టుకోవాలి. ప్రతీ సంకల్పం, ప్రతీ సెకను ఇదే సూక్తి (స్లోగన్) గుర్తుంచుకోవాలి. ఎప్పుడైతే ఇప్పుడే అనే సంస్కారం వస్తుందో అంటే ఇప్పుడు అనేవారే సత్యయుగం ఆదిలోకి వస్తారు. ఎప్పుడో అనేవారు మధ్యలో వస్తారు. ఎప్పుడో అనే వారు సమయం కోసం ఎదురు చూస్తారు. అందువలన పదవి కోసం కూడా ఎదురు చూడవలసి వస్తుంది. కాబట్టి ప్రతి సెకను ప్రతీ సంకల్పంలో ఇదే సూక్తి స్మృతిలో ఉంచుకోవాలి. ఈ పాఠం పక్కాగా అవ్వకపోతే సదా బలహీన సంస్కారమే ఉండిపోతుంది. మహావీరుల సంస్కారం - ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు. మా కన్నా ముందు నుండి వీరు ఉన్నారు. వీరు చేస్తే మేం చేస్తాం అనేది నిర్లక్ష్యం యొక్క సంస్కారం. ఏ సంకల్పం వస్తుందో దానిని ఇప్పుడే చేయాలి. రేపు కాదు, ఈరోజు, ఈరోజు కాదు ఇప్పుడే చేయాలి.

అందరూ విశేష ఆత్మలే కదా? మిమ్మల్ని చిన్నవారిగా భావించటం లేదు కదా? పురుషార్థంలో ప్రతీ ఒక్కరు పెద్దవారే. కార్యవ్యవహారాల్లో చిన్నవారు, పెద్దవారు ఉంటారు కానీ పురుషార్థంలో చిన్నా పెద్దా ఉండదు. పురుషార్థంలో అయితే చిన్నవారైనా ముందుకు వెళ్ళవచ్చు. కార్యవ్యవహారంలో అయితే మర్యాద యొక్క విషయం ఉంటుంది. పురుషార్థంలో మర్యాద అనే విషయం లేదు, పురుషార్థంలో ఎవరు చేస్తే వారు పొందుతారు. ఇప్పుడు పరిశీలించుకోండి. ఇటువంటి పురుషార్థం ఉందా లేక అందరు ఎలా నడుస్తున్నారో అలాగే సాధారణంగా నడుస్తున్నారా? టీచర్ సదా హర్షితులే కదా? టీచర్స్‌కి అనేకుల ఆశీర్వాదాలు అనే సహాయం (లిఫ్ట్) కూడా లభిస్తుంది. మరియు ఎవరైనా బలహీనం అవ్వటానికి నిమిత్తమైతే పాపం కూడా వస్తుంది. అర్థమైందా! ఆ పాపభారం వలన ఏది చేయాలనుకుంటారో అది చేయలేరు. భారం ఉన్నవారు పైకి లేవలేరు. అందువలన కావాలనుకుంటున్నా మారలేకపోతున్నారంటే తప్పకుండా భారం ఉన్నట్లే. ఆ భారాన్ని భస్మం చేస్కోండి - విశేష యోగంతో, మర్యాదలతో మరియు సంలగ్నతతో. లేకపోతే ఆ భారంతోనే సమయం గడిచిపోతుంది, ముందుకి వెళ్ళలేరు. అమృతవేళ లేచి మీ స్థితిని తయారుచేసుకోండి. ఏ స్థితి ఉంటే దాని ప్రమాణంగా స్థితులవ్వగలుగుతున్నారా? ఇది పరిశీలించుకోండి. మీ స్థితిని సరి చేసుకోండి. ఒకవేళ సరిగా లేకపోతే పరిశీలించుకోవటం ద్వారా సరి అయిపోతుంది. మంచిది.

**ఈ మురళీ యొక్క సారం -**


1. ఈరోజుల్లో ఇదే విశేష పురుషార్థం ఉండాలి. ప్రతీ సంకల్పం శక్తిశాలిగా ఉండాలి. సాధారణంగా ఉండకూడదు. సమర్థంగా ఉండాలి. వ్యర్థంగా కాదు. ఏ సంకల్పం వస్తే అది అప్పుడే చేయాలి. రేపు కాదు. ఈరోజే. ఈరోజు కాదు, ఇప్పుడే అంటే ఇప్పుడే చేయాలి.

Created by Universal Document Converter

# డబల్ లైట్ స్వరూపంగా అవ్వండి ....... 25-1-76

**నిరంతర యోగిస్థితి వరకూ చేరుకునే మార్గం చెప్పేవారు, సదా డబల్ లైట్ స్వరూపంగా తయారుచేసే శివబాబా మాట్లాడుతున్నారు -**

భక్తిమార్గంలో లక్ష్మిని మహాదానిగా చూపిస్తారు. మహాదానికి గుర్తుగా ఏమి చూపిస్తారు? (లక్ష్మిదేవి చేయి తెరిచి, ఇచ్చే రూపంలో చూపిస్తారు) చేతిలో ధనం మెరుస్తూ ఉంటుంది. ఇది శక్తుల యొక్క స్మృతిచిహ్నం. లక్ష్మి అంటే ధనదేవి. ఇది స్థూల ధనం కాదు. జ్ఞాన ధనం, శక్తుల ధనం ఇచ్చే దేవి. దేవి అంటే ఇచ్చేవారు. చిత్రం ఎలా తయారుచేశారో అలాంటి ధనదేవీగా అవ్వాలి. జ్ఞానం అయినా ఇవ్వాలి, శక్తులు అయినా ఇవ్వాలి. స్మృతిచిహ్న చిత్రం ఎలా ఉందో అలా చైతన్యంగా మీలో అనుభవం చేసుకుంటున్నారా? ఎవరైనా ఒక్క సెకండు కొరకు అయినా మీ ఎదురుగా వస్తే మీ దృష్టి ద్వారా ఎలా అనుభవం చేసుకోవాలంటే - నేను ఏదో పొందానని, అప్పుడే ఇచ్చే దేవి అని అంటారు. ఇప్పుడు ఇలాంటి సేవ కావాలి. అప్పుడే విశ్వ కళ్యాణం అవుతుంది. ఇంతమంది ఆత్మలకి తప్పకుండా ఇవ్వాలి. ఇచ్చే స్వరూపం సూక్ష్మం మరియు చాలా శక్తిశాలి. సమయం తక్కువ, ప్రాప్తి ఉన్నతం. ఇలా ఇచ్చేటటువంటి శక్తులు, దేవిలు ఎంతమంది తయారయ్యారు? ఇలాంటి దేవిలు ఎంతమంది ఉంటారు? దీనిని అనుసరించే స్మృతిచిహ్నంలో కూడా నెంబర్ ఉంది. కొంతమంది ప్రతీ సమయం ఇచ్చేవారు, కొంతమంది అప్పుడప్పుడే ఇచ్చేవారు. కొంతమంది కొంతమందికే ఇచ్చేవారు, కొంతమంది అందరికీ ఇచ్చేవారు. కొంతమంది అంటారు అవకాశం లభిస్తే చేస్తాం, సహయోగం లభిస్తే చేస్తాం అని. అయితే వారి స్మృతిచిహ్నం ఏమిటి? వారి స్మృతిచిహ్నంలో కూడా తిథి, తారీఖు నిర్ణయించబడుతుంది. సదా చేసేవారికి పూజ కూడా సదా జరుగుతుంది. ఎవరైతే సమయం లేదా సహయోగం యొక్క ఆధారంతో అవకాశం తీసుకుంటారో వారి స్మృతిచిహ్నానికి కూడా తారీఖు నిర్ణయించబడుతుంది. కొంతమంది దేవీలకు వస్త్రములు మారుస్తారు, ప్రతీ కర్మకీ పూజ జరుగుతుంది. దాని ద్వారా ఏమి రుజువు అయ్యిందంటే వారు ప్రతీ కర్మ చేస్తూ కూడా మొత్తం సమయం అంతా దానం చేసారు అని, వారినే మహాదాని అని అంటారు. అందువలన వారికి పూజ కూడా మహాన్‌గా, స్మృతిచిహ్నం కూడా మహాన్‌గా తయారయ్యింది. ఒకరు సదా వెంట ఉంచుకుంటారు. వారితోనే స్నేహం పెట్టుకుని నడుస్తారు. రెండవ వారు వెంటే ఉన్నా కానీ స్నేహాన్ని పెట్టుకోరు. వారి స్మృతిచిహ్నంలో మొత్తం సమయానికి పూజారులు దొరకరు. ఎవరైతే ఇక్కడికి స్వార్థంతో వస్తారో వారి స్మృతిచిహ్నంలో కూడా స్పష్టం అయిపోతుంది - ఇది ఎవరి స్మృతిచిహ్నమో. ఇది కూడా రహస్యం. ఇప్పుడు ఈవిధంగా తయారవ్వాలి. సదా తోటివారి పట్ల సదా స్నేహాన్ని నిలుపుకోవాలి. కేవలం సమయాన్నిబట్టి కాదు, సదాకాలికంగా తోడు నిలుపుకోవాలి. స్వార్థంతో లేదా పని చేయించుకోవటానికి కాదు, స్నేహంతో సదాకాలికంగా తోడు నిలుపుకోవాలి. మంచిది.



Created by Universal Document Converter

# మూడు శ్రేష్ఠ ఈశ్వరీయ వరదానాలు ....27-1-76

సదా ఆరోగ్యంగా, ధనవంతంగా, సంతోషంగా తయారయ్యే వరదానం ఇచ్చే వరదాత, ఆత్మిక దృష్టితో అద్భుతం చేసే ఆత్మిక తండ్రి, బీదవారి నుండి రాజుగా తయారు చేసేవారు, పరమ శిక్షకుడు మరియు శూలాన్ని ముల్లుగా చేసే సద్గురువు అయిన శివబాబా అన్నారు -

ఈరోజు అతి పురాతనం మరియు క్రొత్త పిల్లలు తమ యొక్క నిజ స్థానానికి లేదా సాకార మధుర ఇంటికి, మధువన స్వర్గాశ్రమంలో బాబా మిలనం యొక్క జన్మ సిద్ధ అధికారాన్ని పొంది హర్షిస్తున్నారు. ఇటువంటి హర్షిత ఆత్మలను చూసి బాప్‌దాదా కూడా ప్రతి ఆత్మ యొక్క ప్రాప్తి లేదా అదృష్టాన్ని చూసి హర్షిస్తున్నారు. పిల్లలు తండ్రి నుండి వారసత్వం పొంది ఎలాగైతే హర్షిస్తారో అంటే సంతోషిస్తారో అదేవిధంగా బాప్‌దాదాకి కూడా చివర వచ్చినా కానీ తీవ్రపురుషార్థులుగా తీవ్ర పురుషార్థంలో నిమగ్నమవ్వటం చూసి సంతోషం అనిపిస్తుంది. తీవ్ర పురుషార్థం చేసే వారి ముఖం మరియు నడవడిక బాబా సమానంగా సదా ఆత్మికంగా కనిపిస్తాయి. ఆత్మీయత తప్ప ఇతర ఏ సంకల్పం లేదా స్మృతి ఉండదు. అంటే బాబా ద్వారా ప్రాప్తించిన సర్వశక్తులు స్వరూపంలో కనిపిస్తాయి. వారి యొక్క ప్రతి దృష్టిలో ప్రతి ఆత్మకి దృష్టి ద్వారా అద్భుతం జరిగే ఆత్మీయత కనిపిస్తుంది.

ఇటువంటి శ్రేష్ట స్థితిని ప్రాప్తింప చేసుకోవడానికి సదా రెండు విషయాలను స్మృతిలో పెట్టుకోండి. 1. స్వయాన్ని అకాలమూర్తిగా భావించండి 2. స్వయాన్ని సదా త్రికాలదర్శి మూర్తిగా భావించండి. అకాల సింహాసనాధికారి లేదా అకాలమూర్తి అంటే నిరాకారి స్థితి; త్రికాలదర్శి లేదా త్రిమూర్తి బాబా యొక్క సింహాసనాధికారి అంటే సాకారి కర్మయోగి స్థితి. ప్రతి సంకల్పాన్ని స్వరూపంలోకి తీసుకువచ్చే ముందు ఈ రెండు విషయాలను పరిశీలించుకోండి. నిరాకారి మరియు సాకారి రెండు స్వరూపాల్లో ఉన్నానా? ఈ స్మృతి ద్వారా స్వతహాగానే సమర్ధ స్వరూపంగా అయిపోతారు. అంటే ప్రతి సమయం ఆరోగ్యం, ధనం మరియు సంతోషం అనుభవం అవుతాయి.

శారీరక కర్మభోగం శూలం కంటే ఎంత పెద్ద రూపంలో ఉన్నా కానీ సదా స్వయాన్ని సాక్షిగా భావించటం ద్వారా కర్మభోగానికి వశమవ్వరు. ప్రతి కర్మభోగం శూలం నుండి ముల్లుగా అనుభవం అవుతుంది. భవిష్యత్తులో జన్మజన్మాంతరాలు కర్మభోగం నుండి ముక్తులవుతాం అనే సంతోషం ఈ జన్మలోని కర్మభోగాన్ని సమాప్తి చేసే ఔషదంగా అయిపోతుంది. సంతోషమే మందుగా మరియు ఆహారంగా అయిపోతుంది. ఇప్పుడు స్వయాన్ని పరిశీలించుకోండి - నేను సదా ఆరోగ్యంగా ఉంటున్నానా? సదా ఆరోగ్యభవ! అనే వరదానాన్ని నేను ప్రాప్తింప చేసుకున్నానా? వరదాత బాబా ద్వారా మూడు వరదానాలు - సదా ఆరోగ్యంగా, సంపన్నంగా మరియు సంతోషంగా ఉండే వరదానాన్ని ప్రాప్తింప చేసుకున్నానా? వారసత్వాన్ని సదాకాలికంగా ప్రాప్తింప చేసుకున్నానా లేక అల్పకాలికంగానా? ఏ రకమైన మాయా రోగానికి వశమై సదా ఆరోగ్యంగా ఉండే వారసత్వాన్ని పోగొట్టుకోవటం లేదు కదా? బాబా ద్వారా సదా సంపన్నం అంటే సర్వశక్తులనే ఖజానాతో సంపన్నంగా ఉండే వరదానాన్ని పొందారా? స్వయాన్ని సర్వ ఖజానాలకు యజమానిగా అనుభవం చేసుకుంటున్నారా? అంటే మీకు ఏ శక్తి లోటు లేదు - ఇటువంటి స్థితిని అనుభవం చేసుకుంటున్నారా? దేవతల ఖజానాలో ఏ వస్తువు లోటుగా ఉండదు అనే మహిమ ఉంది కానీ దేవతల కంటే శ్రేష్టమైన బ్రాహ్మణుల మహిమ ఏమిటంటే బ్రాహ్మణుల ఖజానాలో ఏ శక్తి యొక్క

Created by Universal Document Converter

అప్రాప్తి ఉండదు. ఈవిధంగా సదా సంపన్నంగా అనుభవం చేసుకుంటున్నారా? సదా సంపన్నంతో పాటు స్వయాన్ని సదా సంతోషంగా అంటే సదా హర్షితంగా అనుభవం చేసుకుంటున్నారా? మాయ యొక్క లేదా ప్రకృతి యొక్క ఏ ఆకర్షణ లేకపోతే సదా హర్షితంగా ఉంటారు. ఇలా సదా హర్షితంగా ఉండేవారికి సదా ఒకే సంకల్పం స్మృతిలో ఉంటుంది – పొందవలసినదేదో పొందాను, పొందవలసింది ఇక ఏమీ లేదు. ఈ సంకల్పంలో స్థితులయ్యే వారి అంటే సదా సంతోషంగా ఉండేవారి గుర్తు ఏమిటి? సదా హర్షితంగా ఉండేవారు మనసా, వాచా, కర్మణా ద్వారా సర్వాత్మలకు సదా సంతోషాన్ని ఇచ్చే దాతగా ఉంటారు. ఏ ఆత్మ గురించి అయినా బాబా సమానంగా దుఃఖహర్త, సుఖకర్తగా ఉంటారు, సదా నిశ్చింతా చక్రవర్తిగా అనుభవం చేసుకుంటారు. చక్రవర్తి అంటే దాత. ఇలా హర్షితముఖిగా ఉండే ఆత్మ యొక్క సంకల్ప తరంగాల ద్వారా, ఒక్క సెకను యొక్క ఆత్మిక దృష్టి ద్వారా, ఒక్క సెకండు వారిని సంప్రదించినా, నోటి యొక్క ఒక మాట ద్వారా అయినా దుఃఖిగా లేదా చింతలో ఉన్న ఆత్మ స్వయాన్ని సుఖిగా లేదా సంతోషంగా అనుభవం చేసుకుంటుంది. సుఖం ఇవ్వటం మరియు తీసుకోవటమే వారి కర్తవ్యం. యోగ్యమైన రాజుని చూసి ప్రజలు ఎలాగైతే సంతోషిస్తారో అదేవిధంగా సదా ఆరోగ్యంగా, సంపన్నంగా, సంతోషంగా ఉండే ఆత్మను చూసి ఎటువంటి దుఃఖి ఆత్మ అయినా కానీ సుఖాన్ని అనుభవం చేసుకుంటుంది. దాతని చూసి అప్రాప్తి ఆత్మ కూడా ప్రాప్తి యొక్క సంతోషంలో నాట్యం చేయటం మొదలుపెడుతుంది. ఈవిధంగా స్వయాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ఇచ్చేటటువంటి దాత యొక్క పిల్లలు కనుక బాబా సమానంగా దాతలేనా లేక భక్తుల సమానంగా తీసుకునేవారిగా ఉన్నారా? లేక ఇవ్వటం మరియు తీసుకోవటం రెండూ వెనువెంట చేస్తున్నారా? తీసుకునేదే ఇచ్చేటందుకు, ఖజానా ఉన్నదే పంచేటందుకు మరియు దాంతోపాటు విశ్వకల్యాణం కొరకు. ప్రతి సెకను తీసుకోవటంతో పాటు ఇచ్చే దాతగా కూడా అవ్వండి, అప్పుడే విశ్వకల్యాణకారిగా పిలవబడతారు. మీ యొక్క ఇచ్చిపుచ్చుకునే ఖాతాను పరిశీలించుకోండి. ఎంత తీసుకోవాలో అంత తీసుకుంటున్నారా మరియు ఎంత ఇవ్వాలో అంత ఇస్తున్నారా? ఇవ్వటం మరియు తీసుకోవటం వెనువెంట మరియు సమానంగా ఉంటున్నాయా? ఇటువంటి విశ్వకల్యాణకారులే విశ్వ మహారాజుగా కాగలరు.

**ఈవిధంగా మహాదాని, సర్వప్రాప్తుల ద్వారా సర్వాత్మలను సంపన్నంగా చేసేవారికి, భికారులను అధికారిగా తయారుచేసేవారికి, నిర్బల ఆత్మలను శక్తిశాలిగా తయారు చేసేవారికి, సదా ఆరోగ్యంగా, సంపన్నంగా మరియు సంతోషంగా ఉండే ఆత్మలకు లేదా సర్వ శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**



Created by Universal Document Converter

# ఆత్మిక సితారల యొక్క సభ ....... 28-1-76

ప్రకృతి మరియు మాయపై విజయాన్ని పొందేలా తయారుచేసేవారు, సఫలతా లక్షణాలను ఇచ్చేవారు, సర్వ శక్తులకు అధికారిగా చేసే శివబాబా మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా సితారల యొక్క ఆత్మిక సభను చూస్తున్నారు. సభలో విశేషంగా మూడు రకాలైన సితారలు ఉన్నారు. ప్రతీ ఒక్క సితారకి; నేను ఏ సితారను అనేది తెలుసు. 1. సఫలతా సితార 2. అదృష్ట సితార 3. ఆశా సితార. ఇప్పుడు ప్రతీ ఒక్కరు మిమ్మల్ని మీరు అడగండి - నేను ఏ సితార? రోజంతటి దినచర్యలో సంకల్పం, శ్వాస, సమయం, మాట, కర్మ మరియు సంబంధ సంప్రదింపుల్లో సఫలతామూర్తి అనగా సఫలతా సితారగా స్వయాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ఏవిధంగా అయితే బాబా ద్వారా సుఖం, శాంతి, జ్ఞాన రత్నాల యొక్క సంపద; జన్మ సిద్ధాధికారంగా ప్రాప్తించిందో అదేవిధంగా ప్రతీ విషయంలో ప్రతి సమయం సఫలతను కూడా జన్మ సిద్ధాధికారంగా అనుభవం అవుతుందా అనగా సహజంగానే ప్రాప్తిస్తుందా లేక శ్రమ చేసిన తర్వాతా? శ్రమ ఎక్కువ సఫలత తక్కువగా వస్తుందా? ఎంత ఆలోచిస్తున్నారో చేస్తున్నారో అంత కర్మ యొక్క ప్రత్యక్షఫలం ప్రాప్తిస్తుందా? లేక అయిపోతుందిలే! ఇప్పుడు కాకపోతే ఇంకోసారి అవుతుంది!... ఇలా భవిష్య ఫలం యొక్క కోరిక పెట్టుకుని నడుస్తున్నారా? సంకల్పం ఉత్పన్నం కావటంతోనే సఫలత లభించే తీరుతుందనే నిశ్చయంతో కూడిన సంకల్పం ఉంటుందా? ప్రతీ అడుగులో పద్మాల (కోటానుకోట్లు) సంపాదన అని మహిమ ఉంది కదా! అదేవిధంగా ప్రతీ అడుగులో సఫలత నిండి ఉండాలి. సంకల్పం లేదా కర్మ అనే బీజంలో సఫలత అనే వృక్షం ఇమిడి ఉంది. నీడ వలె కర్మ వెంటే సఫలత ఉన్నట్లు అనుభవం అవుతుందా? అటువంటి వారినే సఫలతా సితార అని అంటారు.

రెండవవారు -అదృష్ట సితారలు. వీరిలో కూడా నెంబర్ ఉంది. అదృష్ట సితారల యొక్క విశేషత ఏమిటంటే వారు ఏ సంకల్పం చేసినా, కర్మ చేసినా దానిలో నిమిత్తమాత్ర కష్టం చేస్తారు. కానీ ఫల ప్రాప్తి శ్రమ కంటే ఎక్కువ ఉంటుంది. అదృష్ట సితారలు తమ అదృష్టాన్ని తెలుసుకుని ప్రతి సమయం బాప్‌దాదాకి లక్షలసార్లు ధన్యవాదాలు చెప్తారు. నా అదృష్టం యొక్క తాళం తెరిచావు అంటారు. అదృష్ట సితారల యొక్క వాణీలో మహాన్‌గా తయారుచేసే బాబా యొక్క మహిమ మనస్సు నుండి స్వతహాగానే వస్తూంటుంది. మరియు వారి రూపంలో సంతోషపు మెరుపు విశేషంగా కనిపిస్తుంది. వారి విశేష ప్లాన్ (పద్ధతి) ఏమిటంటే సదా బాబా పేరుని ప్రసిద్ధి చేయాలని, బాబాకి బదులు ఇవ్వాలని ఉంటుంది అంటే బాబా యొక్క ప్రతీ కార్యం వారి జీవితం ద్వారా ప్రత్యక్షం చేయాలనుకుంటారు. సదా బాబాకి స్నేహీగా ఉంటారు మరియు బాబాకి స్నేహీగా చేసేవారిగా ఉంటారు. సదా ఇదే సూక్తి స్మృతిలో లేదా వాణీలో ఉంటుంది - ఓహో బాబా! ఓహో అదృష్టం!! ఈవిధంగా మిమ్మల్ని మీరు అదృష్ట సితారలుగా భావిస్తున్నారా?

మూడవవారు - ఆశా సితారలు. వారి విశేషత ఏమిటి? కొంతమంది ఆశా సితారల నుండి సఫలతామూర్తులుగా కూడా అయిపోతున్నారు. ఆశా సితారలు సదా బాబా యొక్క, శ్రేష్ఠ ఆత్మల యొక్క తోడుని తీసుకుని నడుస్తూ ఉంటారు. ప్రతీ అడుగు సహాయం ఆధారంగా వేస్తారు. ప్రతీ సంకల్పంలో మరియు కర్మలో అవుతుందో అవ్వదో, శ్రేష్టమో లేక సాధారణమో, చేయనా వద్దా... ఇలా నిర్ణయ శక్తి ఉండదు. అంటే స్వయం నిర్ణయించుకోలేరు. నిర్ణయం చేయటానికి


Created by Universal Document Converter

మాటిమాటికీ ఎవరో ఒక న్యాయమూర్తి కావలసి ఉంటుంది. శ్రేష్ఠ సంకల్పాలు చేసే వారిగా ఉంటారు కానీ దృఢ సంకల్పాలు చేయలేరు. ప్రతీ పరిస్థితిలో, సేవా కార్యంలో ఉత్సాహ ఉల్లాసాలు ఉంటాయి కానీ ధైర్యం తక్కువ ఉంటుంది. వారికి ధైర్యం ఇచ్చే తోడు ఎవరో ఒకరు కావాలి. పద్ధతులు చాలా మంచివి తయారుచేస్తారు. సంకల్పాలు సమర్థంగా చేస్తారు కానీ స్వరూపంలోకి పూర్తిగా తీసుకురాలేరు. వాణి ద్వారా లేదా కర్మ ద్వారా సగమో లేదా పావు వంతో పూర్తి చేయగలరు. కానీ వారికి ఒక విశేషత ఉంటుంది. ప్రతీ సమయంలో తోడు తీసుకున్న కారణంగా బాబా స్మృతి ఉంటుంది. వారి నోటి నుండి నషాతో నిశ్చయంతో ఇవే మాటలు వస్తాయి - మా బాబా మా తోడుగా ఉన్నారు. ఆఖరికి ఆ రోజు రానే వస్తుంది, సంకల్పాలని కర్మలోకి తీసుకువచ్చి చూపిస్తాం అనే ఆశ ప్రతీ సమయం ఉంటుంది. మానసికంగా బలహీన పడరు. సంబంధ సంప్రదింపుల్లో కూడా అందరినీ గౌరవం ఇస్తారు అందువలన అందరికీ స్నేహీగా ఉంటారు. వారి ముఖంలో పరివారం యొక్క తోడు మరియు స్నేహం యొక్క మెరుపు కనిపిస్తుంది. ఇటువంటి ఆశా సితారలు ఒక విశేష మాయా యుద్ధం నుండి రక్షణగా ఉంటారు. ఆ ఒక్క విషయం ఏమిటి? వారు దేహాభిమానంలోకి ఎప్పుడూ రారు. దేహాభిమానం అంటే తెలివి యొక్క అభిమానం, బుద్ధి యొక్క అభిమానంలోకి రారు. వారు దీని నుండి రక్షణగా ఉంటారు. అంటే వారి బుద్ధిలో ఏమీ నడవదు అని కాదు. పద్ధతులు (ప్లాన్స్) తయారు చేస్తారు. సంకల్పాలు వస్తాయి. కానీ దృఢత లేని కారణంగా ఎవరో ఒకరిని తోడు తీసుకోవలసి వస్తుంది. ఇప్పుడు అర్థమైందా? మూడు రకాల సితారలు ఎవరో? ఆశా సితారలపై బాబాకి కూడా ఆశ ఉంటుంది. ఎప్పుడో ఒకప్పుడు వీరు ముందుకు దుమకగలరని (హై జంప్). నిరాశవంతులు అందరి ఆశలను తమపై పెట్టుకునేటందుకు నిమిత్తమవుతారు కానీ వీరు ఆశావంతులు. ఆశావంతులపై ఆశ పెట్టుకోవటం ఇలా డ్రామాలో అద్భుత పాత్ర తయారై ఉంది. మంచిది.

సదా స్వయంలో సఫలతా సితారగా అయ్యే లక్ష్యం, లక్షణాలు చూపించేవారికి, బాబా యొక్క సర్వశక్తుల అధికారులకి, బాబా యొక్క సర్వ ప్రాప్తుల అధికారులకి, బ్రహ్మాండానికి మరియు విశ్వానికి అధికారులైనవారికి, ప్రకృతి మరియు మాయపై విజయం పొందేవారికి, విజయీ సితారలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఆత్మిక దీపం మరియు మూడు రకాలైన ఆత్మిక దీపపు పురుగులు ....1-2-76

అన్ని రకాల చక్రాల నుండి విడిపించి చక్రవర్తి మహారాజుగా తయారు చేసేవారు, సదా జాగృతి జ్యోతి, ఆత్మిక దీపం అయిన పరమపిత శివుడు అన్నారు -

ఈరోజు ఆత్మిక దీపం ఆత్మిక దీపపు పురుగులను చూస్తున్నారు. దీపపు పురుగులన్నీ ఒకే దీపానికి స్వాహా అయ్యేటందుకు నెంబరువారీగా తమ ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నారు. నెంబరువన్ దీపపు పురుగులకి స్వయం యొక్క అంటే ఈ దేహాభిమానం యొక్క రాత్రి పగలు, ఆకలి దప్పికల గురించి, తమ సుఖ సాధనాల గురించి, విశ్రాంతి గురించి ఇలా ఏ విషయం

Created by Universal Document Converter

యొక్క ఆధారం లేదు. దేహం యొక్క అన్ని రకాల స్మృతులను కోల్పోయారా అంటే నిరంతరం దీపం యొక్క ప్రేమలో లవలీనం అయ్యారా? ఎలాగైతే దీపం జ్యోతిస్వరూపమో, ప్రకాశ మరియు శక్తిరూపమో అదేవిధంగా దీపం సమానంగా స్వయం కూడా ప్రకాశం మరియు శక్తి రూపమేనా? రెండవ రకమైన దీపపు పురుగులు దీపం యొక్క ప్రకాశం మరియు శక్తిని చూసి దీపానికి తప్పక ఆకర్షితం అవుతారు, దీపానికి సమీపంగా వెళ్ళాలనుకుంటారు, సమానంగా అవ్వాలనుకుంటారు కానీ దేహాభిమానం యొక్క స్మృతి లేదా దేహ సంబంధాల యొక్క స్మృతి, దైహిక వైభవాల స్మృతి ఇలా దేహాభిమానానికి వశమై ఆ తమోగుణి సంస్కారాల యొక్క స్మృతి దీపానికి సమీపంగా వెళ్ళే సాహసాన్ని లేదా ధైర్యాన్ని ధారణ చేయనివ్వటం లేదు. ఇలా భిన్న భిన్న స్మృతుల యొక్క చక్రంలో తిరుగుతూ సమయాన్ని పోగొడుతున్నారు.

**మొదటి నెంబరు** – లవలీన దీపపు పురుగులు అంటే బాబా సమాన స్వరూపాన్ని మరియు శక్తులను ధారణ చేసేవారు, బాబా యొక్క సర్వ ఖజానాలను స్వయంలో నింపుకునేవారు, సమానంగా అయ్యేవారు అంటే లీనం అయిపోయేవారు అంటే అర్పణ అయిపోయేవారు.

**రెండవ నెంబరు** – అనేక రకాలుగా చుట్టు తిరిగేవారు అంటే అనేక స్మృతులనే చక్రం తిరిగేవారు. వారు లీనం అయిపోయేవారు, వీరు ఆలోచించేవారు.

**మూడవ నెంబరు** – వీరు దీపాన్ని చూసి ఆకర్షింపబడతారు కూడా, ఆలోచిస్తారు కూడా కానీ సంశయం యొక్క చక్రంలో ఉంటారు. అంటే రెండు పడవల్లో కాలు పెట్టాలనుకుంటారు. అంటే మాయ యొక్క అల్పకాలిక సుఖాలను కోరుకుంటారు మరియు దీపం ద్వారా అంటే బాబా ద్వారా అవినాశి ప్రాప్తిని కూడా కావాలనుకుంటారు. వీరు మాటిమాటికీ అడుగుతూ ఉండేవారు. రెండవ నెంబరు వారు ఆలోచించేవారు, వీరు అడుగుతూ ఉండేవారు – ఇలా చేయనా, వద్దా? ప్రాప్తి లభిస్తుందా, లభించదా? అవుతుందా, అవ్వదా? కష్టమా, సహజమా? ఈ ఒక్క మార్గమే సరైనదా లేక ఇంకా ఏమైనా ఉన్నాయా? .... ఇలా స్వయంతో లేదా ఇతర అనుభవీ ఆత్మలను అడిగేవారిగా ఉంటారు. కోరిక ఉంది కానీ కోరికంటే ఏమిటో తెలియనివారిగా అయ్యే సాహసం లేదు. కలుసుకోవాలని కూడా అనుకుంటారు కానీ జీవిస్తూ చనిపోవాలని అనుకోరు. జీవిస్తూ చనిపోవటంలో లేదా వదలటంలో హృదయం బ్రద్దలైపోతుంది. ఇలా మూడు రకాలైన పురుగులు దీపం దగ్గరకి వస్తాయి.

నేను ఎటువంటి దీపపు పురుగు? అని మిమ్మల్ని మీరు అడగండి. అనేక రకాల స్మృతులనే చక్రాలన్నీ సమాప్తి అయిపోయాయా లేక ఇప్పటికీ కూడా ఏదోక చక్రం తనవైపుకి ఆకర్షించు కుంటుందా? ఒకవేళ ఇప్పటికీ కూడా ఏదొక వ్యర్థ స్మృతి అనే చక్రం తిరుగుతూ ఉంటే స్వదర్శన చక్రధారి అనే సంగమయుగి బ్రాహ్మణుల బిరుదు పొందలేరు. స్వదర్శనచక్రధారియే కాదు; భవిష్యత్తులో చక్రవర్తి రాజుగా కూడా కాలేరు. 63 జన్మలు భక్తిమార్గంలో అనేక రకాల వ్యర్థ చక్రాలు తిరగటంలో సమయం పోగొట్టుకున్నారు. అదే సంస్కారం ఇప్పుడు అంటే సంగమయుగంలో కేడా వద్దనుకున్నా కానీ ఎందుకు వచ్చేస్తుంది? చుట్లు తిరగటంలో ప్రాప్తి అనుభవం అవుతుందా లేక నిరాశ అయిపోతారా? 63 జన్మలు తిరుగుతూ అన్నీ పోగొట్టుకుని, స్వయాన్ని మరియు బాబాని మర్చిపోయారు అయినా కానీ ఇప్పటికీ ఇంకా అలసిపోలేదా? గమ్యం దొరికినా కానీ ఎందుకు తిరుగుతున్నారు? అవినాశి ప్రాప్తి లభిస్తున్నా కానీ వినాశి అల్పకాలిక ప్రాప్తి ఇప్పుడు కూడా ఆకర్షిస్తుందా? ఇప్పటికీ కూడా ఇతరులు ఎవరైనా గమ్యానికి చేర్చేవారిగా


Created by Universal Document Converter

కనిపిస్తున్నారా? శ్రేష్ఠ గమ్యాన్ని తెలుసుకుని కూడా అవసర సమయంలో ఉపయోగపడుతుందని అల్పకాలిక గమ్యాన్ని కూడా చూసుకుని ఉంచుకున్నారా? ఇలా చాలా చతురమైనవారు కూడా చాలామంది ఉన్నారు. తీసుకునే సమయంలో తీసుకోవటంలో అందరూ తెలివైనవారు కానీ వదిలే సమయంలో బాబాకి చతురత చూపిస్తున్నారు. ఏమి చతురత చూపిస్తున్నారు? వదిలే సమయంలో భోళాగా అయిపోతున్నారు. పురుషార్ధులం, సమయానికి అవే పోతాయి, పరిస్థితులు ఆవిధంగా ఉన్నాయి, కర్మలఖాతా కఠినంగా ఉంది, చేయాలనుకుంటున్నాను కానీ ఏం చేయను? నెమ్మది నెమ్మదిగా అదే అయిపోతుంది ఇలా భోళాగా విషయాలు తయారుచేస్తున్నారు. జ్ఞాన సాగరుడైన బాబాకే జ్ఞానం చెప్పటం ప్రారంభిస్తున్నారు. కర్మల గుహ్యగతి జ్ఞాతకే తమ కర్మకథలను వినిపిస్తున్నారు మరియు తీసుకునే సమయంలో మాత్రం చతురులు అయిపోతున్నారు. చతురతతో ఏమంటున్నారంటే - బాబా నీవు దయాహృదయుడవు, వరదాతవు. నేను కూడా అధికారిని, నీ బిడ్డగా అయ్యానంటే పూర్తి అధికారం నాకు లభించాలి అని అంటున్నారు. తీసుకోవటంలో పూర్తిగా తీసుకోవాలి కానీ వదలటంలో ఎంతో కొంత దాచుకోవాలి అంటే ఏదొక తమ పాత సంస్కారాన్ని, స్వభావాన్ని లేదా సంబంధాన్ని కూడా వెనువెంట ఉంచుకుంటున్నారు. అంటే చతురులే కదా? తీసుకునేది పూర్తిగా కానీ ఇచ్చేది మాత్రం శక్తిననుసరించి. ఇలా చతురత చూపించేవారు ఏ పదవి పొందుతారు? ఇటువంటి చతుర పిల్లలకు డ్రామానుసారం ఏ చతురత జరుగుతుంది? స్వర్గానికి అయితే అందరూ అధికారి అయిపోతారు కానీ రాజధానిలో నెంబరువారీగానే ఉంటారు కదా. స్వర్గ వారసత్వాన్ని బాబా అందరికీ ఇస్తారు కానీ పదవి మాత్రం ప్రతి ఒక్కరి తమ నెంబరు అనుసరించి లభిస్తుంది. అందువలన డ్రామానుసారం ఎటువంటి పురుషార్ధమో అటువంటి పదవి స్వతహాగానే ప్రాప్తిస్తుంది. బాబా నెంబరు తయారుచేయటం లేదు; కొందరిని రాజులుగా తయారుచేసే జ్ఞానం, కొందరికి ప్రజలుగా తయారుచేసే జ్ఞానం చెప్పటం లేదు. ఇలా వేర్వేరుగా చెప్పటం లేదు; సూర్యవంశీయులని, చంద్రవంశీయులని వేర్వేరుగా చదివించటం లేదు. కొందరికి మహారథి అని, కొందరికి గుఱ్ఱపు సవారీ అనే ముద్ర వేయటం లేదు కానీ డ్రామానుసారం ఎటువంటి మరియు ఎంత ఎవరు చేసుకుంటారో అంత పదవిని పొంది వెళ్తారు. అందువలన తీసుకోవటంలో ఎలా అయితే చతురులు అవుతున్నారో అదేవిధంగా ఇవ్వటంలో కూడా చతురులు అవ్వండి, భోళాగా అవ్వకండి. మాయ యొక్క చతురతని తెలుసుకుని మాయాజీత్ అవ్వండి. ఒకే యధార్ధ గమ్యానికి బదులు ఏదైనా అల్పకాలిక గమ్యం ఇప్పటికీ మిగలలేదు కదా అని పరిశీలించుకోండి. వద్దనుకున్నా కానీ బుద్ధి అక్కడికి వెళ్ళిపోతుందా? బుద్ధి ఎక్కడికైనా వెళ్తుందంటే మరో గమ్యం ఏదో ఉన్నట్లు. కనుక హద్దులోని గమ్యాలన్నింటినీ పరిశీలించుకుని ఇప్పుడు సమాప్తి చేసుకోండి. లేకపోతే ఇవి సదాకాలిక శ్రేష్ఠ గమ్యం నుండి దూరం చేస్తాయి. ఇలా చేయండి అని బాబా స్పష్టంగా శ్రీమతం ఇస్తున్నారు కానీ పిల్లలు ఇలా అనేదానిని ఎలా అనేదానిలోకి మార్చేసుకుంటున్నారు. ఎలా అనేదానిని సమాప్తి చేసి బాబా ఎలా నడిపిస్తున్నారో అలా నడవండి. మంచిది.

**ఈవిధంగా దీపం సమానంగా లైట్‌హౌస్, మైట్‌హౌస్ అయ్యే నెంబర్‌వన్ దీపపు పురుగులకి, అనేక చక్రాలను సమాప్తి చేసి స్వదర్శనచక్రధారిగా అయ్యేవారికి, విశ్వయజమానిగా అయ్యే అధికారాన్ని ప్రాప్తింప చేసుకునేవారికి, ప్రతి అడుగు బాబా శ్రీమతానుసారంగా వేసేవారికి, ఒక్క అడుగులో కోటానుకోట్ల శ్రేష్ఠ సంపాదన చేసుకునేవారికి, సదా లవలీనంగా ఉండే దీపపు పురుగులకి దీపం అయిన బాబా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# బాబాకి స్నేహీ అయిన దానికి గుర్తు-
# ఫరిస్తా స్వరూపంగా అవ్వటం ...... 2-2-76

ఫరిస్తాస్థితి యొక్క యోగ్యతలు నింపేవారు, సర్వ గుణాల భండారా అయిన శివబాబా మాట్లాడుతున్నారు -

సదా మీ భవిష్యత్తు ఎదురుగా ఉంటుందా? ఎంతెంత నిమిత్తంగా అయిన టీచర్స్ వారి భవిష్యత్తుని ఎదురుగా పెట్టుకుంటారో అంతగా ఇతరాత్మలకు కూడా తమ భవిష్యత్తుని తయారుచేసుకునే ప్రేరణను ఇవ్వగలరు. మీ భవిష్యత్తు స్పష్టంగా లేకపోతే ఇతరులకు కూడా స్పష్టంగా తయారుచేసుకునే మార్గం చెప్పలేరు. మీ భవిష్యత్తు స్పష్టంగా ఉందా? మహారాజుగా లేదా మహారాణిగా ఏదైనా అవ్వండి కానీ దాని కంటే ముందు భవిష్యత్తు కర్మాతీతంగా, ఫరిస్తాగా అవ్వటం. అది ఎదురుగా స్పష్టంగా ఉందా? ఇలా అనుభవం అవుతుందా - నేను ప్రతీ కల్పంలో ఫరిస్తా స్వరూపంలో ఈ పాత్ర అభినయించాను మరియు ఇప్పుడు కూడా అభినయిస్తానని. ఆ మెరుపు ఎదురుగా వస్తుందా? ఎలాగైతే అద్దంలో మీ స్వరూపం యొక్క మెరుపు చూసుకుంటారో అలాగే జ్ఞానం అనే దర్పణంలో మీ పురుషార్థం ద్వారా ఫరిస్తా స్థితి యొక్క మెరుపు స్పష్టంగా కనిపిస్తుందా? ఎప్పటి వరకు ఫరిస్తా స్థితి యొక్క మెరుపు స్పష్టంగా కనిపించదో అప్పటి వరకూ భవిష్యత్తు కూడా స్పష్టమవవ్వదు. బహూశా నేను ఇలా అవ్వచ్చునేమో లేదా అలా అవ్వచ్చునేమో అనే సంకల్పాలు వస్తాయి. కానీ ఫరిస్తా స్థితి యొక్క మెరుపు స్పష్టంగా కనిపిస్తే అది కూడా స్పష్టంగా కనిపిస్తుంది. కాబట్టి అది కనిపిస్తుందా లేక ఇంకా పరదాలో ఉందా? చిత్రాన్ని విడుదల చేసినట్లుగా మీ ఫరిస్తా స్వరూపం యొక్క విడుదల ఎప్పుడు చేస్తారు? మీరే చేస్తారా లేక ముఖ్య అతిథిని పిలుస్తారా? పురుషార్థం యొక్క బలహీనత అనే పరదాని తొలగిస్తే ఫరిస్తా రూపం స్పష్టంగా కనిపిస్తుంది.

ఇప్పుడు నడుస్తున్నా, తిరుగుతూ సాకార బాబాని చూసినట్లుగా అనుభవం చేసుకోవాలి - సాకార బాబా ద్వారా నడుస్తూ, తిరుగుతూ ఫరిస్తా స్వరూపం లేదా భవిష్య రూపం అనుభవం చేసుకునేవారు, అప్పుడే ఇతరులకి కూడా అనుభవం అయ్యేది. నేను టీచర్‌ని, నేను సేవాధారిని అని అనుకుంటున్నారు అంటే ఎలాంటి సమయమో అలాంటి స్వరూపంగా అవుతున్నారు. కానీ ఇప్పుడు స్వయాన్ని ఫరిస్తా రూపంలో అనుభవం చేసుకోండి, అప్పుడే సాక్షాత్కారం అవుతుంది. సాక్షాత్కార రూపం ఏది? ఫరిస్తా రూపంగా అవ్వటం. నడుస్తూ తిరుగుతూ ఫరిస్తా స్వరూపం. ఒకవేళ సాక్షాత్తు ఫరిస్తాగా కానట్లయితే సాకాత్కారం ఎలా చేయించగలరు? కనుక టీచర్స్ కోసం ఇప్పుడు విశేష పురుషార్థం ఏమిటి? ఫరిస్తాను నేను, సేవార్థం ఈ సాకార సృష్టికి వచ్చాను. ఫరిస్తా కనిపిస్తుంది మరలా మాయం అయిపోతుంది. ఫరిస్తా ఎల్లప్పుడూ ఈ సాకార సృష్టిలోనే ఉండిపోదు. కర్మ చేసేస్తుంది మరలా మాయం అయిపోతుంది. ఎప్పుడైతే ఇలా ఫరిస్తాగా అయిపోతారో అప్పుడు ఈ దేహం మరియు దేహ సంబంధం లేదా పురాతన ప్రపంచంలో పాదం ఉండదు. మేము బాబాకి స్నేహీ అని అంటున్నారు. కానీ బాబా సూక్ష్మవతన వాసి, మీరేమో రోజంతా స్థూలవతన వాసిగా ఉంటే బాబాకి స్నేహీ ఎలా అయ్యారు? కనుక సూక్ష్మవతనవాసి ఫరిస్తాగా అవ్వండి. సర్వ ఆకర్షణలు, తగుల్పాటుల యొక్క సంబంధాలను, మార్గాలను బంద్ చేసేయండి. అప్పుడే బాబాకి స్నేహీ అని అంటారు. ఇక్కడ ఉంటూ కూడా

Created by Universal Document Converter

ఉండకూడదు. ఇదే అంతిమ స్థితి. విశేష సేవార్థం నిమిత్తం అయ్యారు కనుక పురుషార్థం కూడా విశేషంగా చేయాలి. నడుస్తూ, తిరుగుతూ మీరు ఫరిస్తా వలె ఇతరులు అనుభవం చేసుకుంటేనే అది ఇతరులకు కూడా ప్రేరణనిస్తుంది. ఒకవేళ సాకార సృష్టి నుండి అతీతంగా అయిపోతే చిన్న చిన్న విషయాలలో సమయం వ్యర్థంగా పోవటం అనేది ఉండదు. కాబట్టి ఇప్పుడు మనం దుమకాలి (హై జంప్). సాకారి సృష్టి నుండి ఒకేసారి ఫరిస్తాగా ఫరిస్తా ప్రపంచంలోకి వెళ్ళిపోవాలి దానినే దుమకటం అని అంటారు. కనుక చిన్న చిన్న విషయాలు శోభించవు. ఇది బాబా యొక్క విశేష బహుమతి. బహుమతి తీసుకోవటం అంటే ఫరిస్తా స్వరూపంగా అవ్వటం. కాబట్టి బాబా కూడా ఫరిస్తా స్వరూపం యొక్క చిత్రాన్ని బహుమతిగా ఇస్తున్నారు. ఈ బహుమతితో పాత విషయాలన్నీ సమాప్తి అయిపోతాయి. ఎందుకు? ఏమిటి? అని అనకూడదు. నిర్ణయశక్తి, పరిశీలనాశక్తి, పరివర్తనా శక్తి, ఈ మూడు శక్తులూ ఉంటే ఒకరికి ఒకరు శుభవార్త చెప్పగలరు. ఒకవేళ స్వయంలోనే పరివర్తన లేకపోతే ఇతరులలో కూడా పరివర్తన తీసుకురాలేరు.

ప్రశ్న :- ఏ ప్లాన్‌ని అయినా అమలులోకి తీసుకురావాలంటే విశేషంగా ఏ శక్తి అవసరం?

సమా :- పరివర్తనా శక్తి. ఎప్పటి వరకూ పరివర్తన చేసుకునే శక్తి రాదో అప్పటివరకూ చేసిన నిర్ణయాన్ని అమలులోకి తీసుకురాలేరు. ఎందుకంటే ప్రతీ స్థానంలో, ప్రతీ స్థితిలో స్వయం పట్ల అయినా కానీ, సేవ గురించి అయినా పరివర్తన తప్పక చేసుకోవాలి. ఏవిధంగా అయితే సఫలతామూర్తులుగా అయ్యేటందుకు స్వభావ సంస్కారాలు పరివర్తన చేసుకోవలసి ఉంటుందో అదేవిధంగా సేవలో మీ సంకల్పాలను (ఆలోచనల) అక్కడక్కడ పరివర్తన చేసుకోవలసి ఉంటుంది. పరివర్తనా శక్తి ఉన్నవారు ఎటువంటి పరిస్థితిలోనైనా సఫలులు అయిపోతారు. ఎందుకంటే వారు బహురూపీగా ఉంటారు. ప్లాన్స్‌ని సేవలోకి తీసుకువస్తారు. మరియు పాయింట్స్‌ని జీవితంలోకి తీసుకువస్తారు. ఈ రెండింటి కోసం పరివర్తనా శక్తి కావాలి. జ్ఞానవంతులుగా ఉన్నారు. అందువలన ఇది ఇలా అవ్వాలి అనే నిర్ణయం చేస్తున్నారు కానీ పరివర్తన కాలేకపోతున్నారు. దీనికి కారణం పరివర్తనా శక్తి లోపం. ఎవరిలో పరివర్తనా శక్తి ఉంటుందో వారు అందరికీ స్నేహీగా ఉంటారు మరియు సదా సఫలులుగా ఉంటారు. సంకల్పంలో దృఢత తీసుకువస్తే ప్రత్యక్షఫలం లభిస్తుంది. పరివర్తన చేసుకుని సఫలులుగా అవ్వాల్సిందే... ఇదే ధృఢసంకల్పం. సఫలత సఫలతామూర్తులని ఆహ్వానం చేస్తుంది. సఫలతామూర్తులు వస్తే నేను వారి కంఠహారంగా అయిపోతానని. మంచిది.

# భక్తులు మరియు పాండవుల మొదలైనవారి చార్టు...... 2-2-76

భక్తులకు భక్తి యొక్క ఫలం ఇచ్చే భగవంతుడు మరియు పాండవులకు విశ్వ పరివర్తనార్థం శక్తిని ప్రేమని మరియు సహయోగాన్ని ఇచ్చే ఆత్మిక తండ్రి శివబాబా మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా తన యొక్క మూడు రకాల పిల్లల యొక్క లెక్కాచారాన్ని చూస్తున్నారు. ఆ మూడు రకాలు ఎవరు?

1. ముఖ వంశావళి బ్రాహ్మణులు. వీరు బాప్‌దాదాతో పాటు క్రొత్త ప్రపంచ స్థాపనా కార్యంలో సహయోగులు.

2. బాప్‌దాదా లేదా బ్రాహ్మణుల యొక్క స్మరణలో లేదా పిలవటంలో నిమగ్నమై ఉండే భక్తులు.

3. పాత ప్రపంచాన్ని పరివర్తన చేయటం కోసం నిమిత్తమైన యాదవులు. ఈ ముగ్గురి సంబంధం ద్వారా స్థాపనా కార్యము సంపన్నం అవుతుంది. అందువలనే ముగ్గురి కర్మల లెక్కాచారాన్ని చూస్తున్నారు. అయితే ఏమి చూశారు? కార్యార్థం నిమిత్తం అయి ఉన్న ఈ మూడు రకాల పిల్లలు తమ తమ కార్యాల్లో తప్పక నిమగ్నమై ఉన్నారు. కానీ ముగ్గురి కార్యకర్తల కార్యంలో తీవ్రతలో అతి రాకపోతే అప్పటి వరకు అంతము కూడా అవ్వదు. ఎందుకంటే అంతిమానికి గుర్తు 1 అతి. ముగ్గురిలో కర్మ యొక్క తీవ్రత ఉంది కానీ పూర్తి తీవ్రత కావాలి. అప్పుడే కార్యం యొక్క కోర్సు సమాప్తి అవుతుంది.

భక్తుల లెక్కాచారాన్ని చూసినట్లయితే భక్తులకు అల్పకాలిక ఫలం ఏదైతే ప్రాప్తిస్తుందో దానిలో 75% భక్తులు తమ పేరు ప్రతిష్టలు, గౌరవ మర్యాదలు కోసం స్వార్ధ స్వరూప భక్తులుగా ఉన్నారు. అందువలన వారి కర్మ ఫలం యొక్క ఖాతా సమాప్తి కానున్నది. బాబా వారికి ఫలం ఇవ్వవలసిన పనిలేదు. మిగిలిన 25% భక్తులు నెంబర్‌వారీగా సంలగ్నత అనుసారంగా భక్తి చేస్తున్నారు. వారి భక్తికి ఫలం; ఈ పాత ప్రపంచంలోనే లభించాలి ఎందుకంటే భక్తి యొక్క ఖాతా ఇప్పుడు అర్ధకల్పం వరకు సమాప్తి కానున్నది. వారి యొక్క గతివిధులను ఎలా చూశారంటే భక్తులకు కూడా వారి భక్తి యొక్క ఫలితం - ఇప్పుడిప్పుడే చేశారు ఇప్పుడిప్పుడే పొందారు. అంటే అల్పకాలిక సంలగ్నతకు ఫలితముగా ఇప్పుడే అల్పకాలికంగా ప్రాప్తి లభిస్తుంది. భవిష్యత్తుకు జమా అవ్వదు. భక్తుల యొక్క ప్రాప్తి రూపం ఎలా ఉంటుందంటే వర్షాకాలం చీమలకు రెక్కలు వస్తాయి, అవి చాలా సంతోషంతో ఎగురటం మొదలుపెడతాయి కానీ అది అల్పకాలికం. తిరిగి ఆ కాలంలోనే అది సమాప్తి అయిపోతుంది. అప్పుడే ప్రాప్తి అప్పుడే సమాప్తి. అదేవిధంగా ఇప్పటి భక్తులు అంటే కలియుగీ తమోప్రధాన భక్తులు అల్పకాలిక ఫలం యొక్క ప్రాప్తిలో సంతోష పడిపోయేవారు. అందువలన వారి యొక్క ఫల ప్రాప్తి యొక్క కార్యము డ్రామానుసారం సమాప్తి కానున్నది. కేవలం 5% మందికి ప్రాప్తి ఇవ్వాల్సిన సమయం మిగిలియుంది. కనుక ఇప్పుడు అతిగా అంటే పూర్తి శక్తితో అరుస్తారు. విశేషమైన శక్తులని అడుగుతూ ఉంటారు. దీంట్లో కూడా విశేషంగా శక్తులను పిలుస్తారు - వరదానం ఇవ్వండి, శక్తి ఇవ్వండి, ధైర్య సాహసాలు ఇవ్వండని. ఇప్పుడు ఇది అతిలోకి వెళ్ళి మరలా సమాప్తి కానున్నది. కనుక భక్తుల లెక్కాచారం యొక్క రిజిష్టరు సమాప్తి కానున్నది. మిగిలిన కొద్దిమందిది ఇప్పుడిప్పుడే కర్మ, ఇప్పుడిప్పుడే ఫలం రూపంలో సమాప్తి అయిపోతుంది. ఇదీ భక్తుల సమాచారం.


Created by Universal Document Converter

రెండవది - యాదవ సేన యొక్క సమాచారం. వీరి యొక్క లెక్కాచారంలో ఏమి చూసారు? ప్రతి అడుగులో వారికి ప్రశ్నార్థకం ఉండటం చూసారు. వేగాన్ని పెంచడానికి చాలా ఛాత్రకులుగా ఉన్నారు. కానీ ఎంత వేగం పెంచుతున్నారో అంతగా ప్రశ్నలనే గోడలు మాటిమాటికీ అడ్డు వస్తున్న కారణంగా వేగాన్ని పెంచలేకపోతున్నారు. అవి ఏ ప్రశ్నార్థకాలు? 1. ఎవరు మొదలుపెట్టాలి? నేను చేయాలా? వాళ్ళు చేస్తారా? 2. ఇప్పుడు చేయనా? తర్వాత చేయనా? 3. దీని ఫలితం ఎలా ఉంటుందో? ఇలా అప్పుడప్పుడు క్రోధాగ్ని ప్రజ్వలితం అవుతుంది. మరలా ఏమవుతుందో అనే సంకల్ప రూపీ నీరు అగ్నిని చల్లార్చేస్తుంది. 4. ఇదంతా చేసేవారు ఎవరు? ప్రేరకులు ఎవరు? దీనితో అయోమయం అయిపోతున్నారు. వీరి యొక్క గతివిధి ఏమి చూశారు? తమని తామే అర్ధం చేసుకోలేకపోతున్నారు. కాసేపు వివేకం, కాసేపు ఆవేశం ఇదే ప్రపంచంలో ఉన్నారు. అందువలన తమతో తామే అలజడి అయిపోతున్నారు. ఏకాంతవాసిగా కావాలనుకుంటున్నారు కానీ బుద్ధి ఏకాగ్రం అవ్వటంలేదు. అందువలన మాటిమాటికీ ఆవేశంలోకి వచ్చేస్తున్నారు. చాలా వేగంగా ప్లాన్ తయారుచేస్తున్నారు. పూర్తిగా అన్ని తయారుచేస్తున్నారు. సమయం, సేన, శస్త్రములు, స్థానం అన్నీ తయారుచేసుకుంటున్నారు. ఇప్పుడు ఇక అయిపోతుంది అనుకుంటున్నారు. చాలా తీవ్రంగా తయారుచేస్తున్నారు. కానీ చివరకు చేసేటప్పుడు అయోమయం అనే సిగ్నల్ పడిపోతుంది. తయారుగా ఉన్నారు కానీ ప్రేరకుల యొక్క ప్రేరణ కోసం ఎదురుచూస్తున్నారు. తయారుగా ఉన్నారు కానీ ప్రేరకుల ప్రేరణ కోసం ఒక్క సెకను తేడాతో ఉన్నారు. వారు ఒక్క సెకనులోకి చేరిపోయారు. అన్నీ తయారుచేసుకుని ఆ ఒక్క సెకను కోసం ఎదురుచూస్తున్నారు. వారు సంపన్నంగా తయారయిపోయారు. ఇలా బాబా చూసారు. వాళ్ళు వివేకం ద్వారా వాళ్ళకి వాళ్ళు పూర్తిగా తయారయిపోతున్నారు. సమాప్తి చేసేదే మిగిలి ఉంది. ఇది యాదవుల సమాచారం. ఇప్పుడు మీది వినాలి అని కోరిక ఉందా?

ప్రేరణ ఇచ్చేవారు తయారుగానే ఉన్నారు. కానీ తీసుకునేవారి పరిస్థితి ఎలా ఉంది? ఇచ్చేవాళ్ళు ఇస్తున్నారు. తీసుకునేవారు అలసిపోతున్నారు అంటారు. కానీ ఈ విషయంలో తీసుకునేవారు లభించని కారణంగా అలసిపోతున్నారు. తీసుకునేవారు తీసుకోవడానికి తయారు ఉన్నారు. కానీ ఇచ్చేవాళ్ళు ఇప్పటి వరకూ ఇంకా స్వయంతోనే నిమగ్నమై ఉన్నారు. ముఖ వంశావళి బ్రాహ్మణులలో ఏమి చూసారు? అది మీకు తెలుసా? చెప్పాలా? విశ్వ పరివర్తన లేదా విశ్వ కళ్యాణంయొక్క శుభభావన ఎక్కువ మందిలో ఉంది. కానీ యాదవులలో ప్రశ్నార్థకాలు అనే గోడలు ఎలా అడ్డు వస్తున్నాయో, అలాగే బ్రాహ్మణులలో కూడా శ్రేష్ఠ భావనకు ప్రత్యక్షఫలం వస్తుంది. కానీ మధ్య మధ్యలో కోరిక అనేది శుభకామనను సమాప్తి చేస్తుంది. బ్రాహ్మణులగతి ఎలా ఉందంటే శుభభావన, కోరిక రెండింటి ఆట నడుస్తుంది. ఏవిధంగా అయితే బాగా ముగ్గిన పండును అదేవిధంగా భావనకి లభించిన ఫలాన్ని కోరిక రూపీ పక్షి తినేస్తుంది. బ్రాహ్మణులకి పరివర్తనా అయ్యే విధి లేని కారణంగా భావన కామనలోకి మారిపోతుంది. అందువల్ల పురుషార్థం జ్వాలా రూపంగా ఉండటం లేదు. బ్రాహ్మణుల జ్వాలా రూపమే వినాశీ జ్వాలా రూపాన్ని ప్రజ్వలింప చేస్తుంది. అందువలన బ్రాహ్మణులలో ఇప్పుడు జ్వాలారూపం యొక్క అంతిమ పురుష్థారం మిగిలి ఉంది. యాదవుల యొక్క కార్యం ఎలాగైతే సంపన్నం కానున్నదో అలాగే పాండవుల యొక్క కార్యం కూడా సంపన్నం కానున్నది. పాండవుల కారణంగానే యాదవులు ఆగి ఉన్నారు. పాండవుల యొక్క శ్రేష్ఠ ఆత్మిక స్వమానం యొక్క స్థితే యాదవుల యొక్క అలజడి

Created by Universal Document Converter

పరిస్థితి సమాప్తి చేస్తుంది. కాబట్టి మీ స్వమానం ద్వారా అలజడి ఆత్మలకి శాంతి సుఖం యొక్క వరదానం ఇవ్వండి. అర్థం అయ్యిందా? ముగ్గురి పరిస్థితి విన్నారా? మంచిది.

ఈవిధంగా జ్వాలా స్వరూప సర్వ వినాశీ కామనలని శ్రేష్టము మరియు శుభభావనగా పరివర్తన చేసేవారికి, భక్తుల యొక్క అల్పకాలిక అంతిమఫలం ఇచ్చే మహాదానులకి, వరదానం ఇచ్చే దాతలకు, సదా బాబా సమానంగా సర్వుల యొక్క మనో కామనలు పూర్తి చేసేవార్కి, సంపూర్ణ ఫరిస్తా ఆత్మలకి, బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

# ధర్మం మరియు కర్మ యొక్క కంబైండ్ రూపం .... 3-2-76

గుణమూర్తి, త్యాగమూర్తి అయిన దీదీగారు మరియు తన పిల్లలతో అవ్యక్తబాప్‌దాదా మధుర సంభాషణ చేస్తూ, విశేష యుగం అయిన సంగమయుగం యొక్క విశేషతలను వివరిస్తూ పలికిన మధుర మహావాక్యాలు -

ఈనాటి ప్రపంచంలో ధర్మం మరియు కర్మ విశేషంగా మహిమ చేయబడుతున్నాయి. ధర్మం మరియు కర్మ ఈ రెండూ అవసరమే, కానీ ఈనాడు ధర్మం వారు వేరుగా, కర్మ వారు వేరుగా అయిపోయారు. కర్మ చేసేవారు ధార్మిక విషయాలు చేయకండి అని అంటున్నారు,

Created by Universal Document Converter

ధర్మం వారు మేము కర్మసన్యాసులం అని అంటున్నారు. కానీ సంగమయుగంలో బ్రాహ్మణులు ధర్మం మరియు కర్మను కలిపి చేస్తున్నారు. మరయితే రోజంతటిలో ధర్మం మరియు కర్మ యొక్క కంబైండ్ రూపంలో ఉంటున్నారా? ధర్మం అంటే అర్థం - దివ్యగుణాలు ధారణ చేయటం. జ్ఞాన స్వరూపం, దివ్యగుణాలు, స్మృతి స్వరూపం ఇలా అన్ని ధారణలు ఉండాలి. ఏ ధారణని అయినా ధర్మం అని అంటారు. కనుక రోజంతటిలో ఎంతటి బాధ్యతాయుత కర్మ అయినా కానీ అంటే స్థూల కర్మ అయినా, సాధారణ కర్మ అయినా లేదా బుద్ధిని ఉపయోగించి చేయవలసిన కర్మ అయినా కానీ ప్రతి కర్మలో ధారణ అంటే ధర్మం మరియు కర్మ కలిసి ఉంటున్నాయా? ఎక్కువమంది యొక్క ఫలితం ఏమిటి?

ఒక ఒరలో రెండు కత్తులు ఇమడవు లేదా ఒక చేతికి రెండు లడ్డూలు రావు అని అంటారు కానీ సంగమయుగంలో అసంభవ విషయం సంభవం అవుతుంది. ఇక్కడ ఒకే సమయంలో రెండూ వెనువెంట ఉంటాయి. ధర్మం ఉండాలి మరియు కర్మ కూడా చేయాలి దీని గురించే అభ్యాసం చేయిస్తున్నారు. సంగమయుగం విశేష యుగం. ఎందువలన విశేషం అంటే ఈ యుగంలో ఏవైతే విశేషతలు ఉన్నాయో అవి ఇతర యుగాల్లో ఉండవు. ఇతర యుగాలకు లేని విశేషతలన్నీ సంగమయుగానికి ఉంటాయి, అందువలనే విశేష యుగం అని అంటారు. ఎవరైతే ధర్మం మరియు కర్మ కంబైండ్ రూపం యొక్క అభ్యాసిగా ఉంటారో వారే సంగమయుగం యొక్క కంబైండ్ రూపం అయిన తండ్రి మరియు పిల్లలు మరియు ప్రాలబ్ధం యొక్క కంబైండ్ రూపం అయిన శ్రీ లక్ష్మీ నారాయణులు ఈ రెండు కంబైండ్ రూపాలను అనుభవం చేసుకోగలరు లేదా అధికారిగా కాగలరు. మరయితే రెండూ వెనువెంట కలిసి ఉంటున్నాయా? ఎక్కువమందికి ఉంటుందా, లేదా? ఫలితం ఏవిధంగా ఉందనుకుంటున్నారు? అందరూ ఈ అభ్యాసంలో నిమగ్నమై ఉన్నారా? ఎప్పుడైతే నిరంతరం ఈ కంబైండ్ రూపంగా అవుతారో అప్పుడే ప్రాలబ్ధం యొక్క కంబైండ్ రూపాన్ని అంటే శ్రీలక్ష్మీ నారాయణుల యొక్క కంబైండ్ రూపాన్ని ధారణ చేయగలరు. కర్మలో ధర్మం కలిసి లేకపోతే అది సాధారణ కర్మ అయిపోయింది కదా? అందువలన ప్రతి కర్మలో ధర్మం యొక్క రసాన్ని నింపాలి.

ధర్మం మరియు కర్మ రెండూ వెనువెంట ఉన్నాయా లేక ధర్మాన్ని వేరు చేసేసి కర్మ చేస్తున్నారా? లేక ధర్మం సమయంలో కర్మను వేరు చేసేస్తున్నారా? అలా చేస్తే అది కూడా నివృత్తి మార్గం అయిపోతుంది. నివృత్తి మార్గంలో ఒకటే ఉంటుంది. ప్రవృత్తి అంటే కంబైండ్. ఆది నుండి కంబైండ్ పాత్ర , ప్రవృత్తి మార్గంలోని వారు కనుక పురుషార్థం కూడా ప్రవృత్తి పురుషార్థమే ఉండాలి కానీ నివృత్తి మార్గానిది ఉండకూడదు అంటే ఒక్కటే ఉండకూడదు. వారు కుటుంబాన్ని వదిలేసి వేరుగా వెళ్ళిపోతారు అదేవిధంగా ధర్మాన్ని వదిలేసి కర్మలో నిమగ్నం అయిపోతే అది కూడా నివృత్తి మార్గం అయిపోతుంది. సదా ప్రవృత్తి మార్గంలో ఉండాలి ఇటువంటి అభ్యాసం అందరికీ సంపన్నం అయినప్పుడు సమయం కూడా సంపన్నం అవుతుంది. ఎందుకంటే ప్రవృత్తి మార్గం యొక్క సంస్కారాన్ని పురుషార్థి జీవితంలో నింపుకోవాలి. ఇప్పటి నుండే ఈ కంబైండ్ రూపం యొక్క సంస్కారాన్ని నింపుకోకపోతే అక్కడ ఏవిధంగా ఉంటుంది? అద్భుతమైన ప్రవృత్తి మార్గం కదా? ధర్మం మరియు కర్మ యొక్క ప్రవృత్తి మార్గం అని అనండి లేదా కర్మ మరియు యోగం యొక్క ప్రవృత్తి మార్గం అని అనండి ఎలా అనినా కానీ విషయం ఒక్కటే. మంచిది.


Created by Universal Document Converter

# కుడి భుజం, ఎడమ భుజం లాంటి వారే బాబాకి సహయోగులు......6-2-76

రాత్రిని పగలుగా పరివర్తన చేసేవారు, పాతది క్రొత్తగా చేసేవారు, విశ్వ పరివర్తకుడు, విశ్వానికి హితకారి మరియు విశ్వ కళ్యాణి బాబా మాట్లాడుతున్నారు -

బాప్‌దాదా పిల్లలందరిని ఈరోజు విశేషించి సహయోగీ రూపంలో చేస్తున్నారు. బాబాకి సహయోగులుగా అయ్యిన దానికి చూపే స్మృతిచిహ్నం మీకు తెలుసా? చూసారా? సహయోగీ స్వరూపాన్ని భుజాల రూపంలో చూపిస్తారు. ఏవిధంగా అయితే శరీరం యొక్క విశేష కార్యకర్తలు భుజాలో అదేవిధంగా బాప్‌దాదా యొక్క కర్తవ్యంలో కార్యకర్తలు నిమిత్తంగా పిల్లలైన మీరే. సదా బాబాకి సహయోగి అంటే స్వయాన్ని బాబా యొక్క భుజాలుగా భావించి కార్యం చేస్తున్నారా? భుజాలలో కూడా కుడి, ఎడమలు ఉంటారు. అదేవిధంగా కర్తవ్యంలో సదా యదార్ధ రూపంలో తోడు నిలుపుకునే వారిని సహయోగులను వీరు మా కుడి భుజం అంటారు. కాబట్టి ఒకరు కుడి భుజం, రెండవవారు ఎడమ భుజం. కానీ ఇద్దరూ సహయోగులే. అందువలన సాకార బ్రహ్మాబాబాకి అనేక భుజాల యొక్క ప్రసిద్ధత ఉంది. కుడి భుజం అని ఎవరిని అంటారు? అందరూ భుజాలే. చేతులు లేకుండా ఏ పని చేయలేరు కదా! అందువలన సాకార ప్రపంచంలో కూడా అంటారు. ఈ కార్యంలో మీ వ్రేలుని కూడా ఇవ్వండి అని. లేకపోతే ఈ కార్యంలో చేతులు కలపండి అని అంటారు. చేతులు అంటే భుజాలకి, వ్రేలు అంటే సహయోగానికి గుర్తు. అందరూ సహయోగులే. కానీ నెంబర్ వార్.

కుడి భుజం యొక్క విశేషత సదా స్వచ్ఛంగా అంటే శుద్ధంగా, శ్రేష్టంగా ఉంటారు. ఏవిధంగా అయితే ఏదైనా శ్రేష్ట కార్యం లేదా శుద్ధ కార్యం కుడి చేతితోనే చేస్తారు కదా! అదేవిధంగా బాప్‌దాదాకి సహయోగి అయిన కుడి భుజం అయిన వారి మాటలో, కర్మలో, సంపర్కంలో శ్రేష్టంగా మరియు శుద్ధంగా అంటే పవిత్రంగా ఉంటారు. అంటే సదా శ్రేష్ట కార్యార్థం స్వయాన్ని నిమిత్తంగా భావించి నడుస్తారు. ఏవిధంగా అయితే మమూలు భుజాలు చేసేవి. చేయించేది ఆత్మ కదా? అదేవిధంగా కుడి భుజంగా ఉన్న సహయోగులు సదా చేసి చేయించే బాబా స్మృతిలో అంటే కేవలం నిమిత్తంగా భావించి చేస్తారు. స్వయమే చేస్తున్నట్లు భావించరు. అందువలన ప్రతీ కర్మలో అతీతస్థితి, నిరహంకారత్వం, నమ్రత, నవ నిర్మాణం యొక్క శ్రేష్టత నిండియుంటుంది. ప్రతీ సెకను, ప్రతీ సంకల్పం సంపూర్ణ పవిత్రంగా అంటే స్వచ్ఛంగా ఉంటాయి. దీనినే స్వచ్ఛత,

Created by Universal Document Converter

సత్యత అని అంటారు. కుడి భుజం అయిన వారు విశేష శక్తిశాలిగా ఉంటారు. ఏదైనా విశేష బాధ్యత తీసుకోవటానికి కుడి చేతినే ఉపయోగిస్తారు కదా! అదేవిధంగా బాబాకి కుడి భుజం అయిన సహయోగీ ఆత్మ సదా విశ్వ కళ్యాణం, విశ్వ పరివర్తన యొక్క బాధ్యత చాలా సహజ రీతిలో తీసుకుంటుంది. తమకు తానే బాధ్యత వహిస్తారు. సదా మాస్టర్ సర్వ శక్తివాన్ స్థితిని అనుభవం చేసుకుంటారు. కుడి భుజం యొక్క విశేషత కార్యాన్ని తీవ్రంగా చేస్తారు. ఈవిధంగా కుడి భుజం అయిన సహయోగీ ఆత్మ ప్రతీ సబ్జక్టు యొక్క ధారణలో లేదా ఆచరణలో తీవ్ర పురుషార్థిగా ఉంటారు. సదా తయారుగా (ఎవర్‌రెడీ) ఉంటారు. ఇదే కుడి భుజం యొక్క విశేషత.

ఎడమ భుజంగా ఉన్నవారు సదా సహయోగిగా ఉంటారు. కానీ స్వచ్ఛతతో పాటు, అస్వచ్ఛత అంటే సంకల్పం, వాణీ, కర్మలో అప్పుడప్పుడు ఎంతో కొంత అశుద్ధత ఉండిపోతుంది. అంటే సంపూర్ణ స్వచ్ఛత ఉండదు. పురుషార్థంలో తీవ్రత తక్కువగా ఉంటుంది. చేస్తారు. ఆలోచిస్తారు. కానీ ఆలస్యంగా సహయోగం చేస్తారు. కార్యం చేస్తారు. కానీ పూర్తి బాధ్యత తీసుకోవటానికి ధైర్యం ఉండదు. సదా ఉల్లాసం, ధైర్యం ఉంటుంది. కానీ అవి నిరాధారంగా ఉండవు. వారి స్థితి ఎక్కువగా న్యాయవాదిలా (లాయర్) ఉంటుంది. ఎక్కువగా ఆలోచిస్తారు కానీ తక్కువే పొందుతారు. స్వయం స్వయానికి నిర్ణయం చేసుకోలేరు. ప్రతీ చిన్న విషయానికి నిర్ణయం తీసుకోవటానికి వేరొక జడ్జి కావాల్సి ఉంటుంది. కానీ కుడి భుజం లాంటి వారు నియమపూర్వకంగా (లా ఫుల్) జడ్జిగా ఉంటారు. కానీ న్యాయవాదిగా కాదు.

ఇప్పుడు మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. నేను కుడి భుజాన్నా? ఎడమ భుజాన్నా? అని. న్యాయవాదిగా ఉన్నారా లేక నియమపూర్వకంగా ఉన్నారా? బాప్‌దాదాకి అయితే ఇద్దరూ సహయోగులే. సదా మిమ్మల్ని మీరు సహయోగిగా భావిస్తే స్వతహాగానే సహజ యోగిగా అయిపోతారు. చేసి చేయించే వాడు బాబా. కేవలం మేం నిమిత్తులం అని భావిస్తే సదా నిశ్చింతగా, హర్షితంగా ఉండగలం. ఈరోజు బాప్‌దాదా తన సహయోగీ భుజాలను చూస్తున్నారు. అందరూ భుజాలే కదా! అందరి మనస్సులో ఈ శుభ సంకల్పం సదా ఉంటుంది కదా? మేం అందరం విశ్వ నవ నిర్మాణం చేసే విశ్వ పరివర్తకులం అని. విశ్వానికి పరివర్తన చేసే ముందు స్వయం సంపూర్ణ పరివర్తన అయ్యారా? ఎంతెంత స్వ పరివర్తనలో లోపం ఉంటే అంతంత విశ్వపరివర్తనలో కూడా లోపం ఉంటుంది. స్వపరివర్తన తోనే సమయాన్ని కూడా పరివర్తన చేయగలం. స్వయాన్ని చూసుకున్నట్లయితే సమయం గురించి తెలిసిపోతుంది. పరివర్తన సమయం యొక్క గడియారం మీరే. కాబట్టి స్వయం యొక్క గడియారంలో సమయం చూసుకోండి. మొత్తం విశ్వం అంటే సర్వాత్మల యొక్క ధ్యాస అంతా ఇప్పుడు నిమిత్తం అయిన సమయం యొక్క గడియారాలు అయిన మీపైనే ఉంది. ఇప్పుడు ఇంకా సమయం ఎంత ఉంది అని. అందువలన ఈ పాత ప్రపంచం యొక్క సమయంను సమాప్తి చేయటానికి నిమిత్తంగా స్వయాన్ని భావించి స్వయాన్ని సంపన్నం చేసుకోండి. మంచిది. అర్థమైందా?

**ఈవిధంగా విశ్వ పరివర్తకులకు రాత్రిని పగలుగా పరివర్తన చేసేవారికి, పాతది క్రొత్తదిగా చేసే వారికి బాప్‌దాదాకి శ్రేష్ఠ సహయోగి అంటే సదా సహయోగులకు, సదా విశ్వానికి హితకారి విశ్వ కళ్యాణి శ్రేష్ఠ ఆత్మలకి, బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

ఈ మురళీ యొక్క సారం :-

1. మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి కుడి భుజాన్నా, ఎడమ భుజాన్నా అని. న్యాయవాదులా (లాయర్) లేక నియమపూర్వకంగా ఉండేవారా? సదా మిమ్మల్ని మీరు సహయోగిగా భావించటం వలన సహయోగిగా కాగలం చేసి చేయించేవాడు బాబా. కేవలం నేను చేసే నిమిత్తుడను అని భావిస్తే సదా హర్షితంగా నిశ్చింతగా ఉండగలం.

2. స్వపరివర్తనలోనే విశ్వ పరివర్తన చేయగలం. అందువలన ఈ పాత ప్రపంచం యొక్క సమయాన్ని సమాప్తి చేసే నిమిత్తంగా భావించి స్వయాన్ని సంపన్నం చేసుకోండి.

3. ఎవరైతే చేసి చేయించేవాడు బాబా మేం చేసే నిమిత్తులం అని భావిస్తారో వారి ప్రతి కర్మలో అతీత స్థితి మరియు నిరహంకారత్వం మరియు నమ్రత నవ నిర్మాణం యొక్క శ్రేష్టత నిండి ఉంటుంది.

4. విశ్వ పరివర్తనకి ముందు స్వయాన్ని సంపూర్ణ పరివర్తన చేసుకోవాలి. ఎంతెంత స్వపరివర్తనలో లోపం ఉంటుందో అంతంత విశ్వ పరివర్తనలో కూడా లోపం వస్తుంది.

# అవ్యక్త ఫరిస్తాల యొక్క సభ.......7-2-76

అన్ని ఆత్మలకి సుఖం, శాంతి, శక్తి యొక్క దోసిలిని ఇచ్చేవారు, వరదానం ఇచ్చి తృప్తి చేసేవారు, జన్మ జన్మల యొక్క దాహాన్ని తీర్చేవారు, సర్వులని గమ్యాన్ని చేర్పించే ఆత్మిక తండ్రి మాట్లాడుతున్నారు -

బాప్‌దాదా సదా హర్షితులు, సదా హద్దు యొక్క ఆకర్షణలకి అతీతంగా ఉండే అవ్యక్త ఫరిస్తాలను చూస్తున్నారు. ఇది ఫరిస్తాల యొక్క సభ. ప్రతీ ఒక్క ఫరిస్తాకి నాలుగు వైపుల నుండి ప్రకాశ కిరీటం ఎంత వరకూ కనిపిస్తుంది. అంటే ప్రకాశ స్వరూపులుగా (లైట్ హౌస్) శక్తి స్వరూపులుగా (మైట్‌హౌస్) ఎంత వరకూ అయ్యారు అని చూస్తున్నారు.

ఏవిధంగా అయితే భవిష్యత్తు స్వర్గ ప్రపంచంలో అందరిని దేవతలు అంటారో అదేవిధంగా వర్తమాన సమయంలో అందర్ని ఫరిస్తాలు అంటారు. నెంబర్ వారిగా ఏవిధంగా అయితే అక్కడ ప్రతి ఒక్కరూ వారి స్థితిని అనుసరించి సతో ప్రధానంగా ఉంటారో అదేవిధంగా ఇక్కడ కూడా వారి పురుషార్థంను అనుసరించి ఫరిస్తా స్థితి వస్తుంది. కాబట్టి ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్కరి యొక్క ఫలితం చూస్తున్నారు. ఎందుకంటే ఇప్పుడు అంతిమ పశ్చాత్తాపం యొక్క సమయం నడుస్తుంది. ఈ పశ్చాత్తాపం ప్రతి ఒక్కరూ ఎంత పొందారు. ఈ ఫలితంలో రెండు విషయాలు కన్పించాయి. అవి ఏమిటి?

ప్రతి ఒక్కరూ ఏ స్థితి వరకూ చేరుకున్నారు? వ్యతిరేకత ఎక్కువగా ఉందా లేక ఎక్కువ స్థితిలో ఉన్నారా? పురాతన దేహం మరియు పురాతన ప్రపంచం యొక్క స్మృతిలో ఎంత వరకూ పరివర్తన అయ్యారు? నాలుగు సబ్జక్టులలో ధారణా స్వరూపులుగా ఎంత వరకూ అయ్యారు? బాప్‌దాదా యొక్క మూడు రూపాలు - సాకారం, ఆకారం మరియు నిరాకారం ద్వారా తీసుకున్న


Created by Universal Document Converter

పాలనకి చదువుకి ఎంత వరకూ బాబాకి బదులు ఇచ్చారు. అది నుండి ఇప్పటి వరకూ బాప్‌దాదాకి ఏవైతే ప్రతిజ్ఞలు చేసారో ఆ అన్ని ప్రతిజ్ఞలు నిలుపుకునే వారిగా ఎంత వరకూ అయ్యారు? ఎంత లాభం పొందారు? ఇలా ప్రతి ఒక్కరూ స్వయాన్ని పరిశీలించుకుంటున్నారా? నాలుగు సబ్జక్టులని పరిశీలించుకోనే సాధన మీరు చేస్తున్న మహిమ. ఆ మహిమ ఏమిటో తెలుసా? అది అందరికీ జ్ఞాపకమే కదా? ఈ నాలుగు సబ్జక్టులు యొక్క ఫలితం తెలుసుకోవలసి ఉంది. ఇది పరిశీలించుకోండి. నాలుగు విషయాలలో సంపన్నంగా ఉన్నానా అని. ఇప్పటి వరకూ 16 కళా సంపూర్ణంగా ఉన్నానా లేక 14 కళలే వచ్చాయా? సర్వగుణ సంపన్నంగా అయ్యారా లేక గుణ సంపన్నంగా అయ్యానా? అంటే ఏవో కొన్ని గుణములే ధారణ చేసానా? అన్ని మర్యాదలను ధారణ చేసి మర్యాదా పురుషోత్తముడిగా అయ్యానా? సంపూర్ణ అహింసకులుగా అయ్యానా? సంకల్పం ద్వారా కానీ ఏ ఆత్మకి దు:ఖము ఇవ్వటం గాని దు:ఖం తీసుకోవటం గాని హింసయే. సంపూర్ణ అహింసకులు అంటే ప్రతి సంకల్పం ప్రతి అడుగు ఉత్తమముగా అంటే శ్రేష్టంగా ఉండాలి. సాధారణంగా లేదా లౌకికంగా ఉండకూడదు. వ్యర్థం ఉండకూడదు. ఈవిధంగా ఎంత వరకూ తయారయ్యారు? బాప్‌దాదా ఏం చూసారు? ఇప్పటి వరకూ విశేషించి రెండు శక్తులు చాలా అవసరం అని. అవి ఏమిటి?

1. స్వయాన్ని పరిశీలించుకునే శక్తి.
2. స్వయాన్ని పరివర్తన చేసుకునే శక్తి.

ఈ రెండు శక్తుల యొక్క ఫలితంలో ఎంత తీవ్ర పురుషార్థంలో వెళ్ళాలో అంత తీవ్రతను పెంచుకోలేకపోతున్నారు. ఈ రెండు శక్తులలో లోపం ఉన్న కారణంగా ఏదో ఒక ఆటంకం తీవ్రతను పెంచనివ్వటం లేదు. ఇతరుని పరిశీలించే శక్తి ఎక్కువగా ఉంది. ఇతరులని పరిశీలించాలనే సంకల్పం చాలా తీవ్రంగా ఉంది. దీనిలో ముందు మీరు అనే పాఠం పక్కా చేసుకున్నారు. ఎక్కడ ముందు నేను అనాలో అక్కడ అనాలో అక్కడ మీరు అంటున్నారు. మూడవ నేత్రంను బాబా ప్రతి ఒక్కరికీ వరదాన రూపంలో ఇచ్చారు. కానీ ఆ మూడవ నేత్రం ద్వారా బాప్‌దాదా ఏం పని ఇచ్చారో ఆ పనిలో ఉపయోగించటంలేదు. ఆత్మను చూడటానికి మూడవ నేత్రం ఇచ్చారు. ఆత్మిక ప్రపంచం కొత్త ప్రపంచం చూడటానికి ఇచ్చారు. దానికి బదులుగా శరీరాన్ని, శరీరం యొక్క ప్రపంచం చూస్తున్నారు. అంటే యథార్థరీతిలో కార్యంలో ఉపయోగించటం రావటం లేదు. అందువలన ఇప్పుడు సమయం యొక్క గతిని తెలుసుకుని పరివర్తనా శక్తిని స్వయం పట్ల ఉపయోగించండి. సమయం యొక్క పరివర్తనకు చాలా ఎదురు చూస్తున్నారు. స్వపరివర్తనకు తక్కువ ఆలోచిస్తున్నారు. మరలా సమయం యొక్క పరివర్తన గూర్చి ఆలోచిస్తున్నారు. ఇది అవ్వాల్సిందే. స్వయం రచయిత సమయం రచనా రచయిత అయితే స్వపరివర్తన అవుతుంది. పరివర్తనకు ఆధార మూర్తులు. స్వయం మీరే సమయం యొక్క సమాప్తికి అంటే ఈ పురాతన ప్రపంచం యొక్క పరివర్తనకు గడియారం మీరే. మొత్తం విశ్వ ఆత్మలకి గడియారాలైన మీపైనే దృష్టి అంతా ఉంది. ఎప్పుడు ఈ గడియారం సమాప్తి యొక్క సమయాన్ని చూపిస్తుంది అని. మీకు తెలుసా? మీ గడియారంలో ఎంత సమయం అయ్యింది లేక సమయాన్ని చూపించే గడియారాలే సమయం ఎంత అయ్యింది అని అడిగేవారా? మీరు చెప్పేవారా? త్రికాలదర్శులు అడుగుతున్నారు, 'ఇప్పుడు ఏమి అవుతుంది అని'. ఎప్పుడు అవుతుంది? అవుతుందా? అవ్వదా? ఇలా డ్రామానుసారం ప్రతి సమయం పేపర్సు వస్తాయి. ఇక ముందు కూడా వస్తాయి కూడా.

Created by Universal Document Converter

తుఫాను వృక్షాన్ని ఊపుతుంది కదా! అదేవిధంగా నిశ్చయం అనే పునాదిని కదపటానికి పేపర్సు వస్తాయి. ఈ పేపర్సు తీసుకోవటానికి తయారుగా ఉన్నారా లేక బలహీనంగా ఉన్నారా? తెలివైన విద్యార్థి పేపర్ని ఆహ్వానిస్తాడు. బలహీన విద్యార్థులు భయపడతారు. మరి మీరు ఎవరు? నిశ్చయ బుద్ధికి గుర్తు ఏమిటంటే ప్రతి విషయాన్ని ప్రతి దృశ్యాన్ని ఇది నిశ్చితం అని భావించి నిశ్చింతగా ఉంటారు. ఏమిటి? ఎందుకు? ఎలాగా? అని చింతలు లేకపోవటమే ఫరిస్తా స్థితి యొక్క అంతిమతకి గుర్తు. సదా శుభ చింతకులుగా సదా నిశ్చింతగా ఉంటారు. మరి ఆ విధంగా అయ్యారా? ఇప్పుడు ఈ అంతిమ కొద్ది పురుషార్థం యొక్క సమయంలో స్వయంలో సర్వశక్తులు ప్రత్యక్షం చేయండి.

ప్రత్యక్షతా సంవత్సరం జరుపుకుంటున్నారు కదా! బాబాని ప్రత్యక్షం చేయండి. ఈ సంవత్సరం విశేషించి జ్వాలా స్వరూపంగా అంటే ప్రకాశ స్వరూపం (లైట్ హౌస్) మరియు శక్తి స్వరూపం (మైట్ హౌస్) యొక్క స్థితిలో ఉంటూ పురుషార్థం చేయండి. విశేషించి స్మృతి యాత్రను శక్తిశాలిగా చేసుకోండి. జ్ఞాన స్వరూపం యొక్క అనుభవీగా అవ్వండి. ఈ దీని ద్వారా శ్రేష్ట ఆత్మలైన మీ యొక్క శుభ వృత్తి ద్వారా లేదా కళ్యాణకారి వృత్తి మరియు శక్తిశాలి వాతావరణం ద్వారా భ్రమిస్తున్న వారికి, పిలుస్తున్నవారికి, దాహంలో ఉన్నవారికి ఆనందము, శాంతి మరియు శక్తి యొక్క అనుభవం చేయించండి. అర్థం అయ్యిందా? ఇప్పుడు ఏం చేయాలి? వినిపించటమే కాదు అనుభవం చేయించాలి. ఇతరులకు అనుభవం చేయించే ముందు స్వయం అనుభవీమూర్తిగా అవ్వండి. స్వయం పరివర్తన అయ్యి విశ్వంను పరివర్తన చేయాలి. అర్థం అయ్యిందా? దృఢ సంకల్పం యొక్క ఫలితం సఫలత. మంచిది.

**ఈవిధంగా దృఢ సంకల్పం ద్వారా సృష్టి యొక్క నవ నిర్మాణం చేసేవారికి, ఆత్మిక వృత్తి ద్వారా వాయుమండలంను పరివర్తన చేసేవారికి, ప్రతి ఆత్మకి సుఖ శాంతి యొక్క వరదానం ఇచ్చేవారికి, తృప్తి ఆత్మగా తయారు చేసేవారికి, జన్మ జన్మాంతరాల నుండి దాహంతో ఉన్నవారికి దాహంను తీర్చేవారికి, సదా నిశ్చయబుద్ధి, అలజడిలో కూడా అచంచలంగా ఉండేవారికి, జ్ఞాన స్వరూపులు లేదా స్మృతి స్వరూప ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

**ఈ వాణీ యొక్క సారం :-**

1. సర్వ గుణ సంపన్నులుగా, 16 కళా సంపూర్ణంగా, మార్యాదా పురుషోత్తములుగా, సంపూర్ణ అహింసకులుగా ఈ విషయాలలోనే నాలుగు సబ్జక్టుల ఫలితం వచ్చేస్తుంది. కాబట్టి ఈ నాలుగు విషయాలలో ఎంత వరకూ సంపన్నం అయ్యాను అని పరిశీలించుకోండి.

2. బాబా మనకి ఆత్మను చూడటానికి ఆత్మిక ప్రపంచంను, కీర్తి ప్రపంచంను చూడటానికి మూడవ నేత్రం ఇచ్చారు. కానీ దానికి బదులుగా శరీరంను, శారీరిక ప్రపంచాన్ని చూస్తున్నారు. అంటే మూడవ నేత్రాన్ని యథార్థ రీతిలో ఉపయోగించనట్లే.

3. స్వయం రచయిత. సమయం రచన. రచయిత అంటే స్వయం పరివర్తనలోనే రచన అంటే సమయం కూడా పరివర్తన అవుతుంది.

4. పరిశీలించి శక్తి స్వయంను పరివర్తన చేసుకుని శక్తిలో లోపం ఉన్న కారణంగానే ఏదో ఒక ఆటంకం వచ్చి గతిని తీవ్రం కానివ్వటం లేదు. కాబట్టి సమయం యొక్క గతిని తెలుసుకుని పరివర్తనా శక్తిని స్వయంలోకి తీసుకురండి.


Created by Universal Document Converter

# మహారథీ అంటే క్రొత్తది ఏమి కాదు అనే స్థితిలో ఉండేవారు మరియు వ్యర్థ ఖాతా సమాప్తి చేసుకొనేవారు ..... 7-2-76

బాప్‌దాదా యొక్క సహయోగినీ, అలసిపోని సేవాధారి, విశ్వ కళ్యాణీ దీదీ గారిని కలుసుకుంటూ బాబా మాట్లాడిన మహావాక్యాలు -

మహారథీల యొక్క మహాన్ స్థితి యొక్క గుర్తు ఏమిటి? దీని ద్వారా వీరు మహారథులు అని తెలుస్తుంది. 1. మహాన్ పురుషార్థి అంటే మహారథీ ఏ దృశ్యం చూసినా ఇది డ్రామానుసారం అనేక సార్లు జరిగింది. ఇప్పుడు కూడా జరుగుతుంది. ఇదేమీ క్రొత్తది కాదు అనిపిస్తుంది. ఏది క్రొత్త విషయములా అనిపించదు. దేనిలోనూ ఎందుకు? ఏమిటి? అనే ప్రశ్నలే రావు. 2. ప్రతీ విషయం చూసిన దృశ్యంలా అనిపిస్తుంది. ఏదీ క్రొత్తది చేయటం లేదు. పాతదే మరలా చేస్తున్నాము అనుకుంటారు. కల్ప పూర్వం ఏది అయ్యిందో అదే ఇప్పుడు అవుతుంది అనుకుంటారు. ఇప్పుడే ఒక్క సెకనులో జరిగిన విషయం ఎలాగైతే మర్చిపోమో అలాగే ఇది కూడా కల్పపూర్వంలా జరుగుతుంది అనేది కూడా వారు మర్చిపోరు. ఎందుకంటే 1.సాక్షి స్థితిలో ఉంటారు. 2.త్రికాలదర్శిగా ఉంటారు. అందువలన ఇది కల్ప పూర్వం జరిగింది అనే స్మృతిలో తాజాగా ఉంటారు. ఇదొక విశేషత. ఇంకొకటి ఏమిటి? ఏదైనా ఎంత పెద్ద పరిస్థితి లేదా సమస్య అయినా కానీ వారి స్థితి ఉన్నతంగా ఉన్న కారణంగా అది చిన్నదిగానే అనిపిస్తుంది. పెద్ద విషయంగా అనిపించదు. కఠినంగా అనిపించదు. ఏవిధంగా అయితే పెద్ద పర్వతంపై నిల్చుని క్రింద ఉన్న ఏ వస్తువుని అయినా చూస్తే పెద్దది కూడా చిన్నదిగా కనిపిస్తుంది. అదేవిధంగా మహారథుల యొక్క మహాన్ పురుషార్థం ముందు ఏదీ పెద్దదిగా అనిపించదు. కాబట్టి మహావీరులు అంటే మహారథులు యొక్క మహాన్ పురుషార్థం యొక్క గుర్తు ఏమిటి? అంటే పెద్ద శూలం లాంటిది కూడా చిన్న ముల్లులా అనుభవం అవుతుంది. ఇటువంటి మహారథులు యొక్క నోటి నుండి ఏది జరుగుతుందో ఆ మాటలే వస్తాయి. దీనినే సిద్ధి స్వరూపం అంటారు. ఏ మాట మాట్లాడినా ఏ కర్మ చేసినా సిద్ధి అవుతుంది. వ్యర్థం ఉండదు. మహారథులకి గుర్తు ఏమిటంటే వికర్మల ఖాతా పూర్తి అయిపోతుంది. దానితో పాటూ వ్యర్థ ఖాతా కూడా సమాప్తి అయిపోతుంది. ఇదే మహారథీ పురుషార్థానికి గుర్తు. దృష్టి ద్వారా అద్భుతం చేసే సర్వీస్ ప్రారంభించారా? 1. మహాదానిగా 2. వరదానిగా 3. విశ్వ కళ్యాణిగా ఉండాలి. ఈ మూడు విశేషతలు ఒకరిలోనే ఉన్నాయా? లేక ఒకటి ఒకరిలో, ఒకటి ఇంకొకరిలో ఉన్నాయా? కొంతమందికి వరదాని రూపంలో, కొందరికి విశ్వ కళ్యాణ రూపంలో పూజ జరుగుతుంది. పూజ మహిమ, ఒకరికి ఇంకొకరికి తేడా ఉంటుంది. ఎందుకు? మూడు ఉంటాయి కానీ శాతంలో కొంతమందికి కొన్ని వాటిలో, కొంతమందికి కొన్ని వాటిలో శాతాల్లో మార్పు ఉంటుంది. 1. కర్మల యొక్క గతి. 2. ప్రాలబ్దం యొక్క గతి. 3. పూజా మహిమ యొక్క గతి. కర్మల యొక్క గతి ఎంత గుహ్యమో ఈ రెండింటి యొక్క గతి కూడా అంతే గుహ్యం. ప్రాలబ్దం యొక్క సాక్షాత్కారం ఇప్పుడే అవ్వాలి. ఎవరు ఏవిధంగా అయ్యారు? ఏ ఆధారంతో అయ్యారు? ఇవన్నీ స్పష్టం కానున్నవి. వద్దనుకున్నా గాని ఆలోచించలేకపోయినా కానీ ఎలా అవ్వాలో, అటువంటి కర్మ, సేవ నడవడిక, సంబంధం, సంపర్కం స్వతహాగానే వచ్చేస్తాయి. మన నడవడిక అంటే కర్మ దర్పణం. కర్మ దర్పణలో ప్రతి ఒక్కరి యొక్క సాక్షాత్కారం స్పష్టగా కనిపిస్తుంది. మంచిది.

Created by Universal Document Converter

ఈ మురళీ యొక్క సారం :-

1. పెద్ద పర్వతంపై నుంచి చూస్తే క్రింద వస్తువులు పెద్దవి కూడా చిన్నవిగా కనిపిస్తాయి. అదేవిధంగా మహారథీల యొక్క మహాన్ పురుషార్థం ముందు ఏదీ పెద్దవిగా కనిపించవు. శూలంను ముల్లుగా అనుభవం చేసుకుంటారు.

2. మాస్టర్ సర్వశక్తివాన్ స్థితి యొక్క ప్రత్యక్ష స్వరూపం వికర్మల ఖాతాతో పాటు వ్యర్థ ఖాతా కూడా సమాప్తి అయిపోతుంది.

3. మహారథీల యొక్క గుర్తు ఏ విషయం క్రొత్తగా అనిపించదు. ఒక సెకను క్రితం జరిగిన విషయం ఎలా మర్చిపోమో ఇది కూడా కల్ప పూర్వం జరిగింది అనే విషయం మర్చిపోరు. ఎందుకంటే త్రికాలదర్శిగా ఉంటారు.

4. ఏవిధంగా అయితే కర్మలగతి గుహ్యమో అదేవిధంగా వర్తమాన సమయం యొక్క గతి కూడా గహ్యం.

# కనెక్షన్, కరెక్షన్ యొక్క బ్యాలన్స్‌తో అద్భుతం ...... 8-2-76

యథార్థ టీచర్ యొక్క విశేషతలు చెప్తూ పరమ శిక్షకుడు శివబాబా మాట్లాడుతున్నారు -

టీచర్స్ విశేషంగా రెండు విషయాలపై ధ్యాస పెట్టాలి. ఆ రెండు విషయాలు ఏమిటి? మధువనంతో, బాబాతో పాటూ దైవీ పరివారంతో కూడా మర్యాదా పూర్వకమైన సంబంధం ఉండాలి. మర్యాదా పూర్వకమైన సంబంధం అంటే ఏ సంకల్పం లేదా కర్మ చేస్తున్నా కానీ ప్రతీ సమయం దానిని సరిదిద్దుకునే (కరెక్షన్) అభ్యాసం ఉండాలి. రెండు విషయాలు 1. యథార్థ సంబంధం (కనెక్షన్) 2. ప్రతీ సమయం సరిదిద్దుకునే (కరెక్షన్) అభ్యాసం. ఈ రెండింటిలో ఏ ఒక్కటి లోపించినా సఫలతా మూర్తులు కాలేరు. సరిదిద్దుకోవటానికి సదా సాక్షి స్థితి ఉండాలి. సాక్షిగా అయ్యి సరిదిద్దుకోకపోతే బాబాతో యథార్థ సంబంధం పెట్టుకోలేరు. కాబట్టి సదా ఇది పరిశీలించుకోండి. నేను ప్రతి సమయం ప్రతి విషయంలో సరిదిద్దుకుంటున్నానా? అని. 1. బుద్ధిని సరి దిద్దుకోవాలి అంటే బాబా స్మృతియాత్ర చేయాలి. 2. సాకార కర్మలోకి వస్తూ, సాకార పరివారంలో సాకార సంబంధం పెట్టుకుంటూ రెండూ సమానంగా ఉంచుకోవాలి. సాకారీ సంబంధంలోకి రావటంలో మర్యాదా పూర్వకంగా ఉండాలి. ఆత్మిక పరివారంలో ఆత్మీయతతో కాకుండా దేహాభిమానంతో సంబంధం పెట్టుకుంటే అది యథార్థ సంబంధం కాదు. ఎవరికైతే సరి దిద్దుకోవటం, సంబంధం పెట్టుకోవటం వస్తుందో వారికి ఆత్మిక నషా ఉంటుంది. వారికి అతీత స్థితి మరియు అతి ప్రియ స్థితి రెంటూ సమానంగా ఉంటాయి. సర్కస్ చేసేవారు ఈ సమానత అనే దాని ద్వారానే ధనం సంపాదిస్తున్నారు. సమానత ద్వారా అద్భుతం చేసి చూపిస్తున్నారు. అదేవిధంగా ఇక్కడ కూడా సమానత ఉంటే అద్భుతం జరుగుతుంది. మరియు సంపాదన కూడా అవుతుంది. ఒకవేళ ఏదైనా ఎక్కువ, తక్కువ అయిపోతే అద్భుతం జరగదు. సంపాదన రాదు. ఏవిధంగా అయితే ఏదైనా వస్తువులో అన్ని సమానంగా లేకపోతే ఎంత మంచి వస్తువు అయినా దానిలో రుచి ఉండదు. అదేవిధంగా మీ జీవితాన్ని కూడా శ్రేష్ఠంగా, సఫలం



Created by Universal Document Converter

చేసుకునేటందుకు సమానత ఉంచుకోండి. రెండవ విషయం ఎటువంటి సమస్య అయినా ఎటువంటి సమయం అయినా ఆవిధంగా మీ శక్తిశాలి రూపాన్ని తయారుచేసుకోండి. పరిస్థితి ఎదుర్కోవాలంటే దుర్కోనే శక్తి స్వరూపంగా అవ్వండి. ఒకవేళ పరిస్థితిని సహించాలంటే సహన స్వరూపులుగా అవ్వాలి. ఈ విధమైన అభ్యాసం ఉందా? టీచర్స్ అంటే సమానత ఉంచుకునేవారు. ఏవిధమైన సమయమో ఈ విధమైన స్వరూపం ధారణ చేసే శక్తి ఉందా? స్నేహం ఇవ్వవలసినప్పుడు శక్తి, శక్తి ఇవ్వవలసినప్పుడు స్నేహం ఇస్తే దానిని ఏంమంటారు? ఎటువంటి సమయమో అటువంటి స్వరూపం ధారణ చేసే శక్తి లేనట్లు. అప్పుడు సర్వీస్‌లో సఫలత రాదు. నెంబర్ వన్ టీచర్‌గా అవ్వాలంటే ముందు స్వయం ధారణ చేసి అప్పుడు ఇతరులకి చెప్పండి. స్వయం ఆచరించకుండా కేవలం ఇతరులకి చెప్పటం కాదు. ఇతరులకు చెప్పే ముందు అది నాలో ఉందా అని ముందు మీరు చూసుకోండి. ఇతరులకి సహనశీలులుగా అవ్వండి అని చెప్పి స్వయంలో లేకపోతే వారు టీచర్ కాదు. టీచర్ అంటే శిక్షకులు. శిక్షణ ఇచ్చేవారు. స్వయం శిక్షణా స్వరూపులుగా కాకపోతే యథార్థ టీచర్ అనరు. కాబట్టి సదా ఈ సూక్తి స్మృతిలో ఉంచుకోండి. శిక్షకులు అంటే శిక్షణా స్వరూపులు మరియు సమానత ఉంచుకునేవారు. ఇప్పుడు లక్షణాలు కలిగిన టీచర్స్‌ని తయారు చేయాలి. ఎంతమంది ఉన్నారు? అని సంఖ్యను పెంచటం కాదు. లక్షణాలు పెంచుకోండి. అర్థమైందా?

**ఈ మురళీ యొక్క సారం :-**

1. ఎవరైతే సంబంధం పెట్టుకోవటం, సరిదిద్దుకోవటం వస్తుందో వారు ఆత్మిక నషాలో ఉంటారు.

2. నెంబర్‌వన్ టీచర్‌గా అవ్వాలంటే ఏ ధారణ అయినా ముందు స్వయం ధారణ చేసి ఇతరులకి చెప్పాలి. స్వయం ధారణ చేయకుండా ఇతరులకి చెప్పటం కాదు. ఇతరులకి చెప్పే ముందు అది నాలో ఉందా అని చూసుకోండి.

3. ఎటువంటి సమయమో అటువంటి స్వరూపాన్ని ధారణ చేసే శక్తిని పెంచుకోండి.

4. సఫలతామూర్తిగా అవ్వటానికి యథార్థ సంబంధం, సరిదిద్దుకోవటం ఈ రెండూ కావాలి. సాక్షిగా అయితేనే సరిదిద్దుకోగలం. సాక్షిగా లేకుండా సరిదిద్దుకోలేకపోతే యథార్థ సంబంధం జోడించలేము.

## బిందురూప స్థితి యొక్క ప్రాప్తి..... 9-2-76

ప్రశ్న: సర్వ విషయాలు (పాయింట్స్) అన్నింటికీ సారం ఏమిటి?
సమా: పాయింట్స్ యొక్క సారం పాయింట్ రూపంగా అవ్వటం అంటే బిందురూపంగా అవ్వటం.
ప్రశ్న: బిందురూప స్థితి ద్వారాఏ డబల్ ప్రాప్తి లభిస్తుంది.
సమా: బిందురూప స్థితి అంటే శక్తిశాలి స్థితి. దీనిలో వ్యర్థ సంకల్పాలు నడవవు మరియు బిందువు కూడా పెట్టగలం. అంటే జరిగిపోయింది ఏదో జరిగిపోయింది అని. దీనితో కర్మ కూడా శ్రేష్టంగా అవుతుంది. మరియు వ్యర్థ సంకల్పాలు నడవని కారణంగా పురుషార్థం యొక్క


Created by Universal Document Converter

గతి తీవ్రం అవుతుంది. అందువలన జరిగిపోయింది ఏదో జరిగి పోయింది అని భావించాలి. వ్యర్ధ చూడటం, వినటం, మాట్లాడటం అన్నీపోతాయి. సాక్షి స్థితిలో ఉండండి.

**ప్రశ్న: కమల పుష్ప సమానంగా అయ్యే యుక్తి ఏమిటి?**

సమా: ఎవరిలోనూ ఏ లోపం చూసి దాని వాతావరణం యొక్క ప్రభావంలోకి రాకూడదు. దీని కోసం ప్రతీ ఆత్మ పట్ల దయా దృష్టి, వృత్తి ఉండాలి. కానీ ఎదుర్కోనే శక్తి కాదు. ఈ ఆత్మ పొరపాటుకి వశం అయిపోయింది. వీరి దోషం ఏమీ లేదు అనే సంకల్పంలో ఉంటే ఆ వాతావరణానికి లేదా విషయానికి ప్రభావం అవ్వము. దీనినే కమలపుష్ప సమానం అవ్వటం అంటాము.

**ప్రశ్న: సఫలతా మూర్తులుగా కావాలంటే ఏమి చేయాలి?**

సమా: ఇతరులను మార్చటం కాదు స్వయం మారాలి. మహావీరులుగా అవ్వాలి కానీ మల్లయోధులుగా కాదు. మల్ల యుద్ధం చేయటం అంటే ఏదైనా విషయం చెప్తే దాని గురించే సంకల్పాలు నడవటం. ఇది ఏం చేసారు? ఇలా ఎందుకు అన్నారు? ఇలా అనుకోవటం. దీనిలో మనస్సులో లేదా వాచాలో మల్లయుద్ధం చేయటం అని. నమస్కారం చేయటం అంటే తలవంచటం. ఎప్పుడైతే మనం సమస్కారం చేస్తామో అప్పుడే నమస్కారం చెప్తారు. ఇలా అనుకోకండి మేం ఎప్పుడూ వంగే ఉంటున్నాం కానీ మాకు ఎవరూ గౌరవం ఇవ్వటంలేదు. అబద్ధం చెప్తూ వంగకుండా ఉన్నవారికే గౌరవం ఇస్తున్నారు అని. ఇది అల్పకాలికం కానీ ఇప్పుడు దూరదేశీ బుద్ధి పెట్టుకోండి. ఒక్కడ ఎంతెంత తలవంచుకుని ఉంటారో అంతే నమ్రతని ధారణ చేస్తారో అంత మొత్తం కల్పం సర్వ ఆత్మలు మీకు సమస్కారం చేస్తాయి. సత్య, త్రేతా యుగాల్లో మనస్సుతో, ద్వాపర కలియుగాల్లో చేతులతో సమస్కారం చేస్తారు.

**ఈ మురళీ సారం –**

1. బిందురూప స్థితిలో కర్మ శ్రేష్టంగా అవుతుంది. మరియు వ్యర్థ సంకల్పాలు కూడా నడవవు. దీని కారణంగా పురుషార్థం యొక్క గతి తీవ్రం అవుతుంది. బిందువు పేట్టేయటం అంటే జరిగిపోయినది ఏదో జరిగిపోయింది అనుకోవటం.

2. ఎవరిలోనైనా ఏదైనా లోపాన్ని చూసి ఆ వాతావరణం యొక్క ప్రభావంలోకిరాని వారినే కమలపుష్ప సమానంగా అతీతులు అంటారు.

3. సఫలతీమూర్తులుగా అయ్యేటందుకు ఇతరులను మార్చటం కాదు. స్వయం మారాలి.

4. సదా స్మృతిలో ఉంచుకోండి. ఎంతెంత మనం తలవంచటం అంటే నమ్రతని ధారణ చేస్తే అంత మొత్తం కల్పంలో సర్వ ఆత్మలూ నా ముందు నమస్కారం చేస్తాయి అని.




Created by Universal Document Converter